# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 14, జులై 2023 16 పేజీలు


## దరఖాస్తులను పకడ్బందీగా సర్వే చేసి ఆర్థిక సాయం అందించేలా కలెక్టర్లు చొరవ చూపాలి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి గంగుల కమలాకర్**



కొత్తగూడెం, జూలై 13 – ప్రభాతవార్త: వెనుకబడిన కులాలు వారికి, కులవృత్తులు చేసుకొని జీవనం సాగించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకున్న వారి దరఖాస్తులను పకడ్బందీగా సర్వే చేసి వారికి ఆర్థిక సహాయం అందించి జీవనోపాధి చూపాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ



2లో...




## సమ్మె ప్రభావంతో అపరిశుభ్రంగా.. పల్లెలు



### పారిశుద్ధ్య పనులపై తీవ్ర ప్రభావం

ఖమ్మం, ప్రభాతవార్త : పేరుకుపోయిన చెత్త నిల్వలు తొలగించి పల్లెలను పరిశుభ్రం చేయడం గ్రామ పంచాయతీ కార్మికుల ప్రధాన విధి. ప్రతి ఇంటి తలుపుతడుతూ వ్యర్థాలను శివారు చేర్చడంలో వీరి పాత్ర కీలకం. స్వచ్ఛతలో మెరిసే పల్లెల వెనుక వీరి కృషి ఎంతో ఉంది. తెల్లవారుజామున తాగునీటిని సరఫరా చేయడం నుంచి ప్రతి వీధిని వాకిలిగా భావిస్తూ సేవలు చేస్తుంటారు. జీతం చిన్నదైనా గొప్ప మనసుతో గ్రామాలు సేవలు చేస్తుంటారు. కాగా తమ సమస్యలు తీర్చాలంటూ పంచాయతీ కార్మికులు సమ్మెకు దిగారు. పూడికతీసే పారలు మూలకు చేరాయి. ట్రాక్టర్లు కదలడం లేదు. ఫలితంగా పల్లెలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి.



2 లో..



## జోరు.. వాన

### స్తంభించిన జనజీవనం
### లోతట్టు ప్రాంతాలు జలమయం
### చెరువులను తలపిస్తున్న ప్రధాన వీధులు

అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల గురువారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా వర్షం పడటంతో జనజీవనం స్తంభించిపోయింది. వర్షాలు పడుతున్న క్రమంలో పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెరువులకు భారీగా వరద నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. విస్తారంగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పంట పొలాలకు భారీగా వర్షపు నీరు చేరుకుంది.

వివరాలు లోపలి పేజీల్లో...



16వ పేజీలో...

## అర్హులైన గిరిజనులకు పట్టాలు పంపిణీని విజయవంతంగా పూర్తి చేశాం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్**



16వ పేజీలో...

## ఫైల్స్ పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలి

**- ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్**

## వర్ష ప్రభావంతో ఓసీలలో 58వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి.. ఆటంకం



16 లో..

## సమ్మె ప్రభావంతో అపరిశుభ్రంగా పల్లెలు

మొదటి పేజీ తరువాయి

**మల్టీ పర్పస్ సిబ్బందిగా గుర్తించిన ప్రభుత్వం..**

గ్రామాలలో పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించిన ప్రభుత్వం మల్టీపర్పస్ సిబ్బందిగా గుర్తించి వీరి రూ.3వేల వేతనాన్ని రూ.8,500లకు పెంచింది. పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్, వాటర్‌మెన్, ఎలక్ట్రీషియన్, పారిశుధ్య పనులు చేస్తున్నారు. పల్లెల్లో వీధులు, రహదారులు శుభ్రపరచడంతోపాటు మురుగు కాలువల్లో పూడికతీత చేపడుతుంటారు. సీజనల్ వ్యాధులు తలెత్తకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేస్తుంటారు. ట్రాక్టర్ ద్వారా చెత్తను సేకరిస్తూ డంపింగ్ యార్డులకు తరలిస్తుంటారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు వెలకట్టలేనివి. నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే వీరి రక్షణకు అవసరమైన సామాగ్రి పంపిణీలో కొంత జాప్యం జరుగుతుంది. జాతీయ స్థాయిలో పల్లెలు ఉత్తమ ర్యాంకులు సాధించడంలో వీరి సేవలు కీలకం. తమ సమస్యలు తీర్చాలంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు విధులను బహిష్కరించారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించి వేతనాలు పెంచాలని కోరుతూ సమ్మెకు దిగారు. నాలుగు రోజులుగా విధులకు హాజరవ్వడం లేదు. సమ్మెలో భాగంగా మండల కేంద్రాల్లో నిరవధిక దీక్షలు చేస్తున్నారు.

**కార్మికుల డిమాండ్లు..**

జీవో నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేసి, తమ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనం రూ.19వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేసే వారికి రూ.10లక్షల కార్పోరేట్ వైద్యం, రూ.10లక్షల ప్రమాద బీమా కల్పించాలని కోరుతున్నారు. ఏటా అందించే ఏకరూప దుస్తులు, సరిపడా చెప్పులు, సబ్బులు, నూనెలకు డబ్బులను అలవెన్సు రూపంలో చెల్లించాలనుకుంటున్నారు. విధి నిర్వహణలో మరణించిన సిబ్బందికి రూ.10లక్షల పరిహారం అందించాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్సుల జారీతోపాటు ప్రమాదంలో మృతిచెందిన కార్మికుడి అంత్యక్రియలకు తక్షణమే రూ.30వేలు చెల్లించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సిబ్బందిపై ఉన్నతాధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేస్తున్నారు.

**వీధుల్లో చెత్తాచెదారం..**

సీజనల్ వ్యాధులు ప్రబలే వానాకాలంలో గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టడంతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. చెత్తను జనాలు వీధుల్లో పడేస్తున్నారు. పల్లెలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. రోడ్ల వెంబడి చెత్తాచెదారం పేరుకుపోయింది. కాలువల్లో అడ్డంకుల కారణంగా మురుగు నిల్వ ఉంటుంది. పారిశుధ్యం పడకేయడంతో అంటువ్యాధులు, విష జ్వరాలు ప్రబలే ప్రమాదం లేకపోలేదు.

## దరఖాస్తులను పకడ్బందీగా సర్వే చేసి ఆర్థిక సాయం అందించేలా కలెక్టర్లు చొరవ చూపాలి

మొదటి పేజీ తరువాయి

మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కులవృత్తులు చేసుకొని జీవనాధారం పొందుతున్న వెనుకబడిన కులాల వారికి ఆర్థిక సాయం అందించడానికి నూతనంగా ప్రవేశపెట్టిన పథకానికి వివిధ వెనుకబడిన కులాల్లో 36 కమ్యూనిటీలకు సంబంధించిన ధరఖాస్తులు చేసుకున్నారని, ముఖ్యంగా వీరిలో 14 కమ్యూనిటీకి సంబంధించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇస్తూ మిగతా వారికి విడతల వారీగా ఆర్థిక సాయం అందించడానికి సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో చెక్కులు పంపిణీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహిసానతమని, ముందుగా మినిస్టర్‌ని సంప్రదించి నియోజకవర్గ ఎమ్మెల్యేలతో కులవృత్తుల వారికి పంపిణీ చేసే చెక్కుల విషయంలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా తప్పనిసరిగా మీరు చెప్పిన సూచనలు ప్రకారం నియమ నిబంధనలు పాటించి చెక్కులు పంపిణీ చేస్తామని మినిస్టర్‌కి తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ అధికారి ఇందిర పాల్గొన్నారు.

## కమిషనరేట్ పరిధిలో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం



**-దశాబ్ది ఉత్సవాల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన డీసీపీలకు సన్మానం**

**-వర్టికల్స్ ఫంక్షనింగ్ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రామగుండం సిపి రెమా రాజేశ్వరి...**

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త**

రామగుండం పోలీస్ కమిషనర్ పరిధి పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని పెద్దపల్లి డిసిపి వైబావ్ గైక్వాడ్ మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, పోలీస్ అధికారులతో రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి అర్థ వార్షిక నేర సమీక్ష సమావేశంను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. దశాబ్ది ఉత్సవాలు గౌరవ సిఎం బందోబస్తు పటిష్ట ఏర్పాటు చేసిన పెద్దపల్లి డీసీపీ వైబావ్ గైక్వాడ్, మంచిర్యాల డీసీపీ కేకన్ సుధీర్‌లకు సిపి ప్రశంసాపత్రంతో అభినందించడం జరిగింది. అదేవిధంగా రామగుండం పోలీస్ కమిషనర్ పరిధిలో గత రెండు నెలలుగా ఫంక్షనల్ వర్టికల్స్‌లో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి రివార్డు మేళా నిర్వహించారు. ఈ సమావేశంలో సిపి ఈ క్రింది అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. యుఐయు కేసుల డిస్పోజల్, 2018 నుండి 2023 వరకు లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారం పై సమీక్షా ఎస్‌సి, ఎస్‌టి, విమెన్ ఎగనెస్ట్ కేసులు, ఫోక్సో కేసుల, సీనియర్ సిటిజన్ మేయింటనెన్స్ యాక్ట్ కేసుల పరిష్కారం, కన్విక్షన్ నిందితులు నిర్దోషిగా విడుదలకు పోలీసులకు వ్యతిరేకంగా గౌరవ కోర్ట్‌లో అప్పీల్ పిటిషన్ల పై సమీక్షా ఫంక్షనల్ వర్టికల్స్ వారిగా అధికారుల, సిబ్బంది పనితీరు, వర్టికల్స్ పనితీరు మెరుగుపడాల్సిన వర్టికల్స్ శిక్షణపై సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కమిషన్ పరిధిలో గ్రామల వారీగా సిసి కెమెరాల ఏర్పాటు కెమెరాల పనితీరు పై సమీక్ష ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఆకస్మిక తనిఖీలు ఇ-పెట్టి కేసులు, ఐడి, లిక్కర్ గంజాయి, నకిలీ విత్తనాల అక్రమ రవాణ నిల్వకి సంబంధించిన కేసుల వివరాలు తీసుకుంటున్న చర్యల పై సమీక్షించారు. షీటిమ్‌ల పనితీరు, అవగాహన కార్యక్రమాలు, కౌన్సిలింగ్‌లు, నమోదు చేయబడ్డ కేసులకు సంబంధించి వివరాలపై సమీక్షా ఆపరేషన్ ముస్కాన్ టీంలు చేస్తున్న కార్యక్రమాలు చేపడుతున్న చర్యలు సైబర్ క్రైమ్ కేసుల పురోగతి అవగాహన, శిక్షణ కార్యకాలపాలపై ట్రాపిక్ పోలీస్ వారు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ ద్వారా వేసిన చలాన్స్ వివరాలు పెండింగ్‌లో ఉన్న చలాన్స్ వివరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు వివరాలు శిక్షి పడిన కేసుల వివరాలపై కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ ఇన్సిటిట్యూట్ ఏర్పాటుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలి ఎస్‌హెచ్ ఓ అధికారి క్రమశిక్షణతో నిబద్ధతతో పనిచేస్తే సిబ్బంది కూడా మంచిగా పనిచేస్తారు. ప్రతి రోజు రోల్ కాల్ నిర్వహించాలి. దాని వలన ప్రతి ఒక్క సిబ్బందితో మాట్లాడి వారు చేస్తున్న డ్యూటీ గురించి ఎవరు ఏ డ్యూటీ చేస్తున్నారు. సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందితో మాట్లాడి తెలుసుకోవచ్చు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలలో నమ్మకం సెన్సాఫ్ సెక్యూరిటీ కలిగే విధంగా విశబుల్ పోలీసింగ్ ఉండాలి, ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం పట్టణం కాలనీలలో మహిళలలు, చిన్నపిల్లలు, సీనియర్ సిటిజన్స్ సమస్యలపై వారిపై జరుగుతున్న అఘాయిత్యాలపై స్థానిక సమస్యలపై స్థానిక కళాకారులతో అగాహన కార్యక్రమం నిర్వహించాలి. ప్రతి నెల 30వ తేదీన సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించాలి అని అధికారులను ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి గ్రామంలో సుమారు రెండు సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను అవగాహన పరుస్తూ సిసి కెమెరాల ఏర్పాటుకు మరింత ప్రోత్సహించే విధంగా అందరు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా పెద్దపల్లి జోన్‌లో 270 గ్రామలు, 50 డివిజన్స్‌లో 3629 సిసి కెమెరాలను మంచిర్యాల జోన్‌లో 350 గ్రామాలు, 160 వార్డ్సలో 2623 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. గంజాయి అక్రమ రవాణా, అమ్మకం పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. రాబోవు ఎన్నికల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉన్న సిబ్బందితో సిద్ధంగా ఉండాలి. సిబ్బందికి మానిసకంగా వారిని సన్నద్ధం చేయాలి అన్నారు. సమస్యాత్మక పోలీస్ స్టేషన్‌లను గుర్తించాలి. రూట్ బందోబస్తు ఏర్పాట్లు ముందుగానే పరిశీలించాలని తెలిపారు. గత 6 నెలల్లో పెద్దపల్లి మంచిర్యాల జోన్ల పరిధిలో నమోదైన కేసులు నిందితులకు కోర్టు విధించిన శిక్షల పైన సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.



## దస్తురాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్

**కడెం, ప్రభాతవార్త :**



దస్తురాబాద్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నూతనంగా నిర్మించబడుతున్న ఉన్నత పాఠశాల ఎంఆర్సి భవనాన్ని పరిశీలించి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడుతూ పలు విషయాలపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. మున్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. అనంతరం గుడిసెల తండాలో పర్యటించి గ్రామంలో వీధులగుండా తిరుగుతూ ప్రజల అవసరాలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో కానీ, విద్యార్థుల చదువుపట్ల గాని నిర్లక్ష్యం వహించరాదని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఈసారి కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచేలా విద్యార్థులను తయారుచేయాలని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## నేడు సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్‌లు

**ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :**

కుమ్రం భీం జిల్లాలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర, బాలికల కళాశాలలో పలు గ్రూపులకు ఈనెల 14న ఖాళీగా ఉన్న సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు డిసిఓ బాలరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సీఈసి, హెచ్ఈసి గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీ చేయుటకు సిర్పూర్ (టి) సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ తీసుకొనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో 2023-24 విద్యా సంవత్సరం మార్చిలో 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు మాత్రమే శుక్రవారం ఉదయం సిర్పూర్ (టి) సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల (బాలురు) లో హాజరు కావాలన్నారు. సప్లమెంటరి పాసైన పదో తరగతి విద్యార్థులకు అర్హత లేదన్నారు. స్పాట్ అడ్మిషన్స్ కొరకు విదనఆయర్థులు ఉదయం 9.30 గంటల వరకు కళాశాలకు రావాలని కోరారు.

## మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో భాగ్యనగర్ కాలనీవాసుల చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ పట్టణం భాగ్యనగర్ కాలనీ 33వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఖమ్మం నర్సింలు, సీనియర్ నాయకులు వెంకటరమణ, పసులోటి రవి, పసులోటి మోహన్, పసులోటి నరహరి, పసులోటి సురేంధర్, పసులోటి నర్సింలు, సురేష్, తిరుపతి, శేఖర్, వినోద్, లలిత్ రాజ్, నరేంధర్, నారాయణ, చేని కళ్యాణ్, గోపాల్, ఉదయ్, బాబు, జగన్, రాజు, శ్రీనివాస్, శ్యామ్‌తో పాటు పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరినసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార పార్టీ అవినీతి, కుటుంబ పాలనను, స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతి అక్రమాలను అరికట్టేందుకు నిర్మల్‌లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కలిసిసమిష్టిగా కృషిచేయాలని వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్, పట్టణ ఇంచార్జి గాదె విలాస్, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కండ్లకు గంతలు కట్టుకొని జీపీ కార్మికుల నిరసన

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా గురువారం ఇల్లెందు పట్టణంలో కండ్లకు గంతలు కట్టుకొని జోరు వానలో నిరసన ప్రదర్శన చేశారు. ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయం నుంచి కొత్త బస్టాండ్ వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్నలు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మొండి ఉందన్నారు. గత ఎనిమిది రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం




చెటివాని ముందు శంఖం ఊదిన చందంగా ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని, సమ్మెను విరమింపచేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. మండల జేఏసీ చైర్మన్ తొగర సామేల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రామల్ల మోహన్‌రావు, కారంగుల కిరణ్, ఎలక రాధాకృష్ణ, ఎగ్గి విజయ్‌కుమార్, బోశెట్టి గోపి, గుగులోతు లక్ష్మణ్, సుమలత, అరుణ, కుంజ శ్రీను, దనసరి వంశీ, ఆర్కే, పడిగ కోటి, కిశోర్, బాలరాజు, తిరుపతి, వెంకన్నలు పాల్గొన్నారు.

# యంద్రయాన్ 3 విజయవంతం కావాలి

### ఎవివి కళశాల ప్రిన్సిపాల్ డా.భుజెందర్ రెడ్డి



**వరంగల్ జూలై 13 ప్రభాతవార్త:**

భారత దేశం శాస్త్రజ్ఞులు నిర్వహించే మూడవ చంద్రయాన్ ప్రయోగం విజయవంతం కావాలని ఎవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రా ఆఫీసర్ కొడిమాల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో కళాశాల విధ్యార్థులతో కమాన్ ఇండియా ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కళాశాల ప్రిన్సిపాల్ డా,ఎ భేజెందర్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం అత్యంత ప్రతాష్టాత్మకంగా నిర్వహిస్తున్న దేశ శాస్త్రజ్ఞులు చంద్రుని గగన తలంపై పరిశోధన చేస్తున్న చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం కావాలని ప్రతి బారతీయుడు కోరుకోవాలని అన్నారు. భారతదేశం ప్రపంచ ధేశాలకు ఐటి, టెక్కాలజీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో పెద్దన్న పాత్ర పోషించాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్.సంజీవ, డా.అనిత, డా.శ్రీధర్ జి.శ్రీనివాస్. శ్రీమతి, స్వప్న, చండీశ్వర్, డా.సుధాకర్ సీనియర్ వాలంటీర్లు అశోక్, కార్తీక్, పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సంక్షేమానికి బిజెపి పాత్ర వహిస్తుంది: జె.ఎస్.ఆర్

### ప్రతి మండల రిపోర్టర్ కు 10 లక్షల ఇన్సూరెన్స్

**భీమదేవరపల్లి జూలై13 ప్రభాతవార్త:**

జర్నలిస్టు సంక్షేమానికి బిజెపి పాత్ర వహిస్తుందని బిజెపి సీనియర్ నాయకులు జెఎస్ఆర్ హామీ ఇచ్చారు. గురువారం హుస్నాబాద్ బియోజకవర్గ బిజెపి సీనియర్ నాయకులు జనపరెడ్డి సురేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల మోడీ జహిరంగ సభతో బిజెపి పార్టీ ఊపందుకుందని కుటుంబ పాలనతో తెలంగాణకు ప్రజలకు నష్టం కలిగిందని తెలంగాణ ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా జర్నలిస్టులకు కనీసం ఇళ్లస్థలాలు ఇవ్వకపోవడం స్థానికి ఎమ్మెల్యే అనమర్థలకు చిహ్నమని మండల ప్రతి రిపోర్టర్‌కు పది లక్షల ఇన్సూరెన్స్ భవిష్యత్తులో జర్నలిస్టులను ఆదుకిని వారికి నివేషణ స్థలాలు ఇళ్లను కూడా మంజూరు చేయుటకు కృషి చేస్తామని అన్నారు. బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు ఊసకోయల ప్రకాష్, జి ఎస్ ఆర్ యువసేన కార్యకర్తలు నరేందర్ రెడ్డి, ప్రభాస్ హరీష్ తదిదతరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అడ్డాగా వరంగల్ నక్షత్రశాల

### ఉమ్మడి రాష్ట్రంలో నిరవదికంగా వెలుగొందిన నక్షత్రశాల
### స్వరాష్ట్రంలో బిఆర్ఎస్ మందు బాబులకు అడ్డాగా మార్చింది
### మోదీ హయాంలో దేశం గగన తలంలో విహరిస్తుంది
### కెసిఆర్ పాలనలో రాష్ట్రం మధ్యం మత్తులో ఊగుతుంది
### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు

**వరంగల్ జూలై13 ప్రభాతవార్త:**

ఉమ్మడి వరంగల్ నగరానికి తలమానికంగా వెలుగొందిన కార్పోరేషన్ ప్రధాన కార్యాలయం పరిదిలోని నక్షత్రశాల జల్సాలకు, తాగుబోతులకు, మందుబాబులకు అడ్డాగా మారిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిదిలోని హిందూజ ప్రతాప రుద్ర నక్షత్రశాలను స్థానికి బిజెపి నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోది ప్రభుత్వం హయాంలో దేశం గగన తలంలో విహరించి ప్రపంచ దేశాలకు ధీటుగా నిలుస్తుంటే కెసిఆర్ పాలనలో స్వరాష్ట్రంను అక్రమాలకు మధ్యం మత్తుకు బానిసగా మారుస్తున్నారని హెద్దేవచేశారు. విధ్యార్థులను సైన్స్ ద్వారా జ్ఞానవంతులుగా మార్చే వరంగల్ నక్షత్రశాల అధికార పార్టీ చేతగాని తనంతో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మరుగున పడిందని తెలిపారు. దేశం చద్రయానం పేరుతో ఒకటం విడుత రెండవ విడుత మూడో విడుత అంటూ ప్రయోగం చేస్తుంటే వరంగల్ పాలక వర్గం అవగాహన పెంచే ప్లానిటోరియంను మూలన పడేశారని అగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేకు అక్రమ సంపాదనపై ఉన్న శ్రద్ధ విధ్యార్థుల భవిష్యత్తుపై లేదని విధ్యార్థులు మేధోశక్తి పెంచుకుంటేనే జిల్లా రాష్ట్ర దేశం భాగుపడుతుందని హితువు పలికారు. రాష్ట్రంలో సామాన్యులకు విధ్యను దూరం చేసే ప్రమాదకరమైన కుటిల ప్రయత్నం జరుగుతుందని దానకి డూడూ బస్వన్న బ్యాచ్ ఎమ్మెల్యేలు ఎంపిలు మంత్రులు దద్దమ్మల్లా తలలు ఊపుతున్నారని అన్నారు. వరంగల్ నక్షత్రశాలను పున:ప్రారంభించడంతో పాటు రాష్ట్ర స్థాయిలో విధ్యార్థులకు సైన్స్ సాంకేతికను అందించాల్సిన గురుతర బాధ్యత అధికార పార్టీ పాలకులపై ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రచార కార్యదర్శి బైరి శ్యాం సుందర్, గొండా లక్ష్మణ్, మైదం వీరస్వామి, ఒంటెల ప్రసాద్, తుమ్మ రమేశ్, కుసుమ శ్రీను తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ఆత్మచైర్మన్ చంద్రమోహన్ జన్మదిన వేడుకలు

**హసన్‌పర్తి జూలై13 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో హన్మకొండ జిల్లా ఆత్మచైర్మన్ కందుకూరి చంద్రమోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకే కట్ చేసి పండ్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలకు పిఎసిఎస్ డైరెక్టర్ వీసం కరుణాకర్ రెడ్డి, ఎర్ర గట్టుగుట్ట దేవస్థానం డైరెక్టర్ కాల్వ శ్రీనివాస్, ఎర్రగట్టు గుట్ట దేవస్థానం మాజీ డైరెక్టర్లు పాడి గణపతి రెడ్డి, గొర్రె చిన్న రమేష్ మాటేటి కుమారస్వామి, ఎస్టి సుధాకర్, ఎలక రాజ్ కుమారస్వామి, ఉచిత సుధాకర్, పప్పుల కుమారస్వామి, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగే మురళి, పోతరాజు ప్రభాకర్, జన్ను కిషన్, మేకల శోభన్, ఎస్ టి కృష్ణ, గుండ వేణి మురళీకృష్ణ, తోట కృష్ణమూర్తి, తలకోక్కుల మల్లయ్య, మేకల రమేష్, గడిపి బిక్షపతి, పిట్టల నరేష్, శీలం జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి నాయకులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**మామునూర్ జూలై13 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు వరంగల్ జిల్లా కేంద్రంలోని రంగశాయిపేట ప్రాంతంలోని గవిచర్ల క్రాస్ జంక్షన్ లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ రోహిత్ పిడిఎస్యు అర్జున్ పిడిఎస్యు శశి మాట్లాడుతూ బుధవారం జరిగిన బందులో విద్యా సమస్యలను పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మంత్రుల నివాసం ముట్టడికీ ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసులు లాఠీచార్జి చేయడంను ఖండించారు. బూతులు తిడుతూ అమ్మాయిలని చూడకుండా బలవంతంగా విద్యార్థులపై పోలీసులు ఒక్కసారిగా పిడిగుద్దులు గుద్దుతూ దాడులు చేయడం దౌర్జన్య పాలన అన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు హస్టల్స్, గురుకులాలకు నోట్ పుస్తకాలు ఇవ్వలేదని సోంత భవనాలు లేకుండా గురుకులాలు చాలి, చాలని సౌకర్యాలతో అద్దె భవనాల్లో నడుస్తున్నాయన్నారు. నాణ్యమైన భోజనం, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లో టీచర్స్ లేరని రాష్ట్రంలో 24 వేల టీచర్స్ ఖాళీలు భర్తీ చేమడంలేదని అన్నారు. లక్షల రరూపాయలు ఫీజులు, డోనేషన్లు పేరుతో దోచుకుంటున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తోపాటు ఇతర స్కూల్లపై చర్యలు తీసుకోవాలని వార్యార్థి సంఘాల నాయకులను ఇబ్బందులకు గురి చేసిన యాజమాన్యం పై క్రిమినల్ కేసులు పెట్టాలని డిబాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎండి పూర్ ఖాన్, మహేష్, రంజిత, యశ్వంత్, వంశీ, సుక్రిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిదిగా ఉదయ్ కిరణ్

**మామునూర్ జూలై13 ప్రభాతవార్త:**

వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ మామునుర్ కు చెందిన అంబాల ఉదయ్ కిరణ్ ను నియమిస్తూ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరరూరి రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షన్మకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే నివాసంలో నియామక పత్రాన్ని ఉదయ్ కిరన్ కు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.






# వాస్తవాలను వక్రీకరించడంలో నిపుణుడైన పుట్టలింగం అబద్దాలను తిప్పికొట్టండి

**చర్ల, జూలై 13 - ప్రభాతవార్త:**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్ ఐజీ సుందర్ రాజ్ పట్టిలింగం వాస్తవాలను వక్రీకరించడంలో నేర్పరి..

.తన సర్వీసు సకాలంలో ఎప్పుడూ వాస్తవాలను ప్రజల ముందు ఉంచని విషయం బస్తర్ ప్రజలకు కొత్త కాదు. ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించే తెలివితేటలతో పోలీస్ డిపార్ట్‌మెంట్ అతడ్ని అధికార ప్రతినిధిని చేసింది. అబద్దాలు చాలా తేలికగా చెప్పే పట్టిలింగం అసత్య, అర్ధసత్యాల తో మీడియా బయటకు రావడాన్ని మా పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. నక్సలైట్ల కాళ్లు వేగంగా పెకిలించబడుతున్నాయి. అందుకే నక్సలైట్లు మారడానికి సిద్ధమవుతున్నారు. నేపాల్, ఫిలిప్పీన్స్‌లో వారి సంస్థలు చురుగ్గా ఉన్నట్లు సమాచారం అందింది. నక్సలైట్లు ఎక్కడా విజయం సాధించలేరు.

మన విప్లవోద్యామాన్ని అంతం చేసేందుకు వరుసగా మూడేళ్లుగా ఏరియల్ ట్రాకింగ్ జరుగుతోందని,

అయితే పోలీస్ అధికార ప్రతినిధి సిగ్గులేకండా ఖండి స్తున్నారని, గాయపడిన వారితో సహా మీడియా ముందుకు వచ్చి బాంబులు పేల్చినా, ఐజీ పి.సుందర్‌రాజ్ తన నాలుక నుంచి ఒక్కసారి కూడా సత్యాన్ని అంగీకరించే సాహసం చేయ లేదు.

మే 2021లో సిలింగర్‌లో ముగునగరు జన్ సంఘర్ష్ కార్యకర్తలు పోలీసుల కాల్పుల్లో మరణించారు.

కానీ కొత్వాల్‌ని దొంగ తిట్టి నట్లుగా విప్లవకారులపై ఆ నేరాన్ని చూపి పోలీ సులను రక్షించేందుకు అధికార ప్రతినిధి ముత్తిలింగం సాహెబ్ ప్రయత్నించారు. పోలీసుల మాటల్లోని అబద్దాలను తిప్పికొట్టి నిజాలు బయట పెట్టాలని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సెంట్రల్ రీజినల్ బ్యూరో ప్రతినిధి ప్రతాప్ తెలిపారు.

## తరగతిగదులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కేసముద్రం, జూలై 13, ప్రభాతవార్త**
మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని పాఠశాలలో మన ఊరు–మన బడి కార్యక్రమం కింద నూతనంగా నిర్మించిన తరగతి గదులు, డైనింగ్ హాల్‌ను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా కోట్లాది నిధులు వెచ్చిస్తున్నదన్నారు. ఇందులో భాగంగా పూసపల్లి పాఠశాలలో కూడా నిర్మాణాలకు రూ.21.89 లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేందుకు అందరు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ అహర్నిషలు కష్టపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచ్ విజితరవిచందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్, సత్యనారాయణరావు, నవీన్‌రెడ్డి, నజీరహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో పురోగతి కనిపించాలి

## బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా

## టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశం



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ పరిధిలోని నగరవాసులు అప్లే చేసుకున్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో పురోగతి కనిపించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా సూచించారు. గురువారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో టౌన్ ప్లానింగ్ అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని తక్కువ పురోగతి ఉందని వేగవంతంగా పరిష్కరించాలని ఆర్థిక అంశాలు ఎల్‌ఆర్‌ఎస్‌తో ముడిపడి ఉన్నందున వేగవంతం చేయాలని ఎల్‌ఆర్‌ఎస్ అసిస్టెంట్‌లకు గుర్తింపు కార్డులు అందజేస్తామని సాంకేతికంగా ఏమైనా సమస్యలు ఎదురైతే టిపీఎస్‌లతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పరిష్కారం చూపాలని ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున ఏజెన్సీ ఎక్కువ మందిని నియమించుకొని ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సమస్యలను ఒక చాలెంజ్‌గా తీసుకొని నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాలని, నగరంలోని శిథిలా భవనాల తొలగింపు ప్రక్రియలో ఎటువంటి మార్పు కనిపించడం లేదని ముఖ్యంగా ఆయా ప్రాంత పరిధిలోని ఏసీపీలు, ఎటువంటి చొరవ చూడనం లేదని శిథిలావస్థలో ఉన్న భవనాల తొలగింపుపై వేగం పెరగాలని ఆగస్టు మాసంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, శిథిల భవనాల తొలగింపు ప్రక్రియ యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేయాలని, ఇందుకోసం అద్దె ప్రాతిపాదికన జేసీబీలను సమకూర్చుకోవాలని శిథిల నిర్మాణాలకు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కమీషనర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈకృష్ణరావు, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, డిప్యూటి కమీషనర్‌లు శ్రీనివాస్‌రెడ్డి,జోనా పాల్గొన్నారు.

## తహసిల్ కార్యాలయాన్ని సందర్శించిన ట్రెయినీ ఐఎఎస్

**గూడూరు, జూలై 13, ప్రభాతవార్త**



గూడూరు తహసిల్ కార్యాలయాన్ని గురువారం ట్రెయినీ ఐఎఎస్ అధికారి (అసిస్టెంట్ కలెక్టర్) పింకేష్‌కుమార్ సందర్శించారు. కలెక్టరేట్ గ్రీవెన్‌సెల్ ఫిర్యాదులకు సంబంధించి గూడూరు మండాలనికి చెందిన ఫిర్యాదులపై ఆయన ఈ సందర్భంగా విచారణ జరిపినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. మండలంలోని బొల్లెపెల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ముల మధ్య ఉన్న భూవివాదంపై గ్రీవెన్ స్‌లో అందిన ఫిర్యాదుపై విచారణ జరిపిన అధికారి ఫిర్యాదుదారులతో మాట్లాడారు. రిజిస్ట్రేషన్ సెక్షన్‌ను పరిశీలించిన పింకేష్‌కుమార్ ధరణి ఆపరేటర్‌కు పలు సూచనలు చేసారు.

## మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

**ఇనుగుర్తి, జూలై 13, ప్రభాతవార్త**
నూతనంగా ఏర్పాటైన ఈ మండలాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిసి కాలనీలో ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన రూ.45లక్షల సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి తీసుకరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబిదబి,ఎంపిడిఓ రవిందర్‌రావు, పిఆర్ ఏఈ మానస,డిఈ నర్సింహా నాయక్, జడ్పిటీసి శ్రీనాథరెడ్డి,సర్పంచ్‌లు దార్ల రాంమూర్తి,నీలం యాకయ్య,మామిడి శోభన్, రామన్న, జె అరుణ, హరిచంద్రు, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.



## శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందాలి : ఎస్పీ గౌష్ ఆలం

**ఏటూర్‌నాగారం, జూలై 13, ప్రభాతవార్త:**
శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేయాలని ములుగు జిల్లా ఎస్పీ గౌష్‌ఆలం అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులను, కిట్‌లను , స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించారు.అనంతరం సిబ్బంది పరెడ్‌ను పర్యవేక్షించారు. అనంతరం స్టేషన్ ఆవణలో మొక్కలు నాటారు. అ నంతరం ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టు కార్యాకలాపాలను నిరోధించడంలో అహర్నిశలు కృషి చేస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, సీఐ రాజు, ఎస్ఐ కృష్ణ ప్రసాద్; ఎస్ఐ 2 పోరిక లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వాడీ వేడిగా సర్వ సభ్య సమావేశం

**అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి**

**అధికారుల పనితీరు బాధాకరం**

**రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి**

**మండలంలో 158 మందికి పోడు పట్టాల పంపిణీ**

**ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదు**

**అధికారుల పనితీరులో అసహనం వ్యక్తం చేసిన జడ్పీ చైర్ పర్సన్ బడే నాగాజ్యోతి**



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త:**
వెంకటాపూర్ మండల కేంద్రములోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వ సభ్య సమావేశం వేడి వేడిగా సాగింది. పలు అభివృద్ధి కార్యక్రమాల మీద, పలు సమస్యల మీద సమావేశం జరిగింది. మండలంలో 158 మందికి రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి, జడ్పీ చైర్మ పర్సన్ బడే నాగజ్యోతి గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందునాయక్, ఎంపీపీ బుర్ర రజిత, జడ్పిటిసి రుద్రమదేవి, తహసిల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్ల చేతులమీదుగా పోడు భూములకు పట్టాలు పంపినీ చేయడం జరిగింది. అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన వెంకటాపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలంలో స్థానిక ఎంపీడీఓ శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి ములుగు జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి హాజరయ్యారు. ఈ సమావేశంలో రెవెన్యూ అశువైద్యం, మిషన్ భగీరధ, ఇరిగేసన్ తదితర శాఖలపైన ప్రగతి నివేదికలు అధికారులు తెలిపారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తి స్థాయి సమాచారం లేకుండా హాజరయ్యారు. అనంతరం ఆయన ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. వెంకటాపూర్ మండలంఓల అధికారుల తీరు ఆశించిన స్థాయిలో లేదని, వారి పనులు చాలా బాధాకరంగా ఉన్నాయని, వచ్చే సర్వ సభ్య సమావేశానికి అయినా అధికారులు పూర్తి సమాచారంతో రావాలని, వీలైతే మళ్లీ ఆగస్టు నెలలో సర్వసభ్య సమావేశం నిర్వహించాలని, పూర్తి సమాచారం అందించని అధికారులకు శోకాజు నోటీసులు జారీ చేయాలని స్థానిక ఎంపీడీఓకు సూచించారు.

### ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదు: బడే నాగజ్యోతి

ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటేనే అధికారులు ప్రజల మననలు పొందుతారని, రానున్న సర్వసభ్య సమావేశాలలో ఇటువంటి సమస్యలు మళ్లీ పునరావృతం కారాదని, అధికారులు ప్రజాప్రతినిధులతో పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్మమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోవిందు నాయక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, జెడ్పీటీసీ రుద్రమదేవి, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంఆర్ఓ మంజుల, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతిపాలన కొనసాగిస్తున్న కేసీఆర్

*జనగామ, జూలై 13 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో విద్యాలయాల పరిస్థితి ఏవిధంగా ఉందో హిమాన్సు వాళ్ల తాత కేసీఆర్‌కు వివరించడం అభినందనీయమని బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు, మాజీ ఎంపీ ధరావత్ రవీందర్‌నాయక్ అన్నారు. జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ధరావత్ రవీందర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి మనుమడు హిమాన్షును తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని, ఎందుకంటే రాష్ట్రంలో విద్యాలయాల పరిస్థితి ఏవిధంగా ఉందో హమాన్షు వాళ్ల తాతకు తెలియచేయడంపట్ల అని తెలిపారు. సీఎంను చెప్పుతో కొట్టాలని కొట్టిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న స్కూళ్ల పరిస్థితిని వివరించాలన్నారు. రాష్ట్రంలో ఒక అవినీతి అరాచక పాలనను కేసీఆర్ సాగిస్తున్నారని వారు



ఆరోపించారు. బంగారు తెలంగాణను కాస్తా తాగుబోతుల తెలంగాణ చేసిందని, రాష్ట్రంలో విద్య ఉచితంగా కేసీ టు పీజీ ఇవ్వాల్సి ఉంగా రాష్ట్రంలో వైన్‌షాపులను ఎక్కువగా పెట్టి ఈ రాష్ట్రంలో తాగుబోతుల మీద ఉన్న శ్రద్ధ చదివే విద్యార్థుల మీద లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నారని వారి ఉద్యోగ కల్పనకై కేసీఆర్ దగ్గర ఎలాంటి స్కీములు లేవని, కులాల వారిగా స్కీములు పెట్టి ఎలక్షన్లు రాగానే దొంగమాటలు చెప్పి ఓట్లు దోచుకునే ప్రయత్నం వారు చేస్తున్నారన్నారు. సమావేశంలో బానోతు రామ్‌కోటినాయక్, శివరాజ్ యాదవ్, నారాయణ, కీర్తి నర్సయ్య, తిరుపతి, మధు, నరేష్ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి మాత్రమే డబుల్‌బెడ్ ఇండ్లు



*స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 13 ప్రభాతవార్త :*

అర్హులైన వారికి మాత్రమే డబుల్ బెడ్ ఇండ్లు అలాగే ఇండ్ల స్థలాలు ఇస్తామని తహసీల్దార్ లావుడ్య పూల్‌సింగ్ చౌహాన్ అన్నారు. గురువారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి మంజూరైన 30డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు రెండవ గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ మొదటి గ్రామసభలో వచ్చిన సుమారు 40మంది అభ్యంతరాలను విచారణ చేయడం జరిగిందన్నారు. అందులో మొత్తం 30పేర్లను గ్రామసభ నందు ఎంపికచేసి గ్రామసభలో వారిపేర్లను చదివి వినిపించడం జరిగిందన్నారు. అదేవిధంగా సర్వే నంబర్ 175లోగల మూడు ఎకరాల భూమి అలాగే సర్వే నంబర్ 700లోగల 3.18ఎకరముల ప్రభుత్వ భూమిలో అర్హులైన 97మంది లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించామన్నారు. అందులో సుమారు 30దాకా అభ్యంతరాలు తెలియచేస్తూ దరఖాస్తులు రావడం జరిగిందని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను మరల పరిశీలించి విచారణ జరిపి తిరిగి ఒక వారం రోజుల గడువు లోపల తిరిగి గ్రామసభ నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల పేర్లు ప్రకటిస్తామని తహసీల్దార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డ్యాగల ఉప్పలస్వామి, ఉప సర్పంచ్ రామచందర్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, పంచాయతీ సెక్రటరీ జేసుమని, వీఆర్ఏ శ్రీనివాస్, వార్డుసభ్యులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పశుగ్రాసాల పెంపకంపై అవగాహన

*లింగాలఘణపురం, జూలై 13 ప్రభాతవార్త :*

పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కళ్లెం గ్రామంలో పాడి రైతులకు పశుగ్రాసాల పెంపకంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా పవువైద్యాధికారి మాట్లాడుతూ పశుగ్రాసాల సాగులో మెళకువలు, పాలదిగుబడి పెంపుదలతో ప్రాముఖ్యతను వివరించారు. డాక్టర్ ఎస్.నేహ మాట్లాడుతూ పాతర గడ్డి తయారీ విధానం, ఎండుగడ్డి నిల్వచేసే విధానం ప్రాముఖ్యతను, చాఫ్ కట్టర్ ఉపయోగించడం వల్ల పశుగ్రాసాల వృధాను తగ్గించవచ్చుని తెలియచేశారు. లింగాలఘణపురం పశువైద్యాధికారి డాక్టర్ ఎ.అనిత మాట్లాడుతూ ఏవార్షిక, బహు వార్షిక పప్పుజాతిరకాల పశుగ్రాసాల సాగుపై అవగాహన కల్పించారు. డాక్టర్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి మల్లేశం, జిల్లా పశువైద్య, పవుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ఎల్.మనోహర్, విజయ డైరీ చైర్మన్ నకీర్త శ్రీను, ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘం చైర్మన్ కొండబోయిన సత్తయ్య, స్థానిక పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఐటీసీ ప్రజల ప్రాణాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మించాలి

*అశ్వాపురం,జులై13,ప్రభాతవార్త.*

బూర్గంపాడు మండలం సారపాకలో ఐటీసీ పేపర్‌బోర్డ్స్ లిమిటెడ్ 8వ ప్లాంట్ విస్తరణలో భాగంగా నేడు చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణలో కలుషిత ప్రాంతాల ప్రజల ప్రాణాలకు,ఆరోగ్యాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇవ్వాలని తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆయన పార్టీ జిల్లా నాయకులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి,పిప్పళ్ల శ్రీనివాస్‌తో కలసి విలేకరులతో మాట్లాడుతూ ఐటీసీ పిఎస్‌పిడి ప్లాంట్ విస్తరణలో కలుషిత ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, ఐటీసీకి అనుబంధంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధిజ అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగితే కఠినచర్యలు

*పినపాక,జులై13,ప్రభాతవార్త*

వానాకాలం వరినాట్లు సమీపిస్తున్న నేపథ్యంలో దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగే ట్రాక్టర్ల ఓనర్లు,డ్రైవర్లపై కఠినచర్యలు చేపడతామని ఏడూళ్ళబయ్యారం ఎస్సై ఎస్కే నాగూల్ మీరా ఖాన్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలోనూ దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు తారు రోడ్లు ఎక్కవద్దని,తప్పని పరిస్థితిలో దమ్ముచక్రాలకు పట్టాలు అమర్చుకొని ఒకప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళాలని,పొలంలో నుండి తారు రోడ్డు ఎక్కక ముందే ట్రాక్టరు దమ్ముచక్రాలను మట్టిలేకుండా శుభ్రపరచాలని,అతిక్రమిస్తే చర్యలు చేపడతామని తెలిపారు.




## మధిర గడ్డపై గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం

**నియోజకవర్గంలో కమల్‌రాజు**

**చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తించారు**

*ముదిగొండ, జూలై 13, ప్రభాతవార్త :*



అందరం కలిపికట్టుగా పనిచేసి మన కమల్‌రాజును ఎమ్మెల్యేగా గెలిపించుకుందామని జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య, మండల యూత్ అధ్యక్షులు బండ్ల వాసు అన్నారు. మండల కేంద్రమైన ముదిగొండలో గురువారం ఏర్పాటు చేసిన యువజన విభాగం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శిలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తలతో, గ్రామస్తులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. లింగాల కమల్‌రాజును ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మండలంలో మన ముందు ఉండే నాయకుడని, మన మండల అభివృద్ధి కూడా బ్రహ్మాండగా అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. ఎవరు ఎన్ని మాటలు అన్న బీఆర్ఎస్ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని మన పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. కొంత మంది పని లేక మన నాయకుల మీద దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని కూడా తప్పుకొట్టాలని ఎక్కడ వెనకడుగు వేయవద్దని బీఆర్ఎస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్తకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ అధ్యక్షులు బలుసు మురళికృష్ణ, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జీ నరేందర్‌రెడ్డి, ముదిగొండ సోషల్ మీడియా అధ్యక్షులు దారా రాము, కార్యదర్శి పాషా, చింతకాని, మండల యువజన విభాగం అధ్యక్షులు శ్రీను, దరిపల్లి వీరబాబు, అయా గ్రామల అధ్యక్షుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినికి నగదు బహుమతి అందజేసిన జీవీమాల్ అధినేతలు

*బోనకల్ ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోటమర్రి నందు గత సంవత్సరం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని, మండల స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించిన బుడిగబోయిన పావనికి జీవీ మాల్ అధినేతలు శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి దంపతులు విశిష్ట ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలలో భాగంగా వారి కుమార్తె లీలా లాస్య చేతుల మీదుగా రూ.10వేల నగదు బహుమతి అందజేశారు. ఈ నగదు బహుమతి అందజేసినందుకు గాను విద్యార్థిని, విద్యార్థిని తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది జీవీ మాల్ అధినేతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.






## జీఎం (సీపీపీ)ని సన్మానించిన ఏరియా జీఎం

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*



ఈ నెలలో పదవీ విరమణ చేయనున్న జీఎం (సీపీపీ) కొండయ్యను ఏరియా జీఎం శాలెంరాజు ఘనంగా సన్మానించారు. గురువారం జీఎం కార్యాలయానికి వచ్చిన జీఎం సీపీపీని శాలువ కప్పి పూలమాల వేసి సత్కరించారు. ఆయన కంపెనీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రఘురామిరెడ్డి, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఎస్వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా సర్వే ఆఫీసర్ సదానందం, ఏజీఎం సివిల్ రామకృష్ణ, పీవో జీకేవోసీ శ్రీరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 17న ఖమ్మం, భద్రాద్రి జిల్లాల ఈత జట్ల ఎంపికలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 13 - ప్రభాతవార్త:*

ఈ నెల 23, 24 తేదీల్లో సికింద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో పాల్గొనేందుకు జట్ల ఎంపికలు చేయనున్నట్లు హనుమంతరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలను ఈ నెల 17వ తేదీన స్థానిక సీఈఆర్ క్లబ్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో ఉదయం 10 గంటలకు ఉభయ జిల్లాల వారికి పోటీలు ఉంటాయని చెప్పారు. మరింత సమాచారం కోసం 9866923395, 9908053539 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## బదిలీపై వెళ్తున్న డీఎఫ్‌వోకు సన్మానం

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*



బదిలీపై వెళ్తున్న జిల్లా అటవీ అధికారి లక్ష్మణ్ రంజిత్ నాయక్ దంపతులను రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సన్మానించారు. జిల్లా కేంద్రంలోని వనవిహార్‌లో జిల్లా డీఎఫ్‌వో రంజిత్ నాయక్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువ కప్పి సత్కరించారు. ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అక్కడ ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డీహెచ్‌ఈడబ్ల్యూ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:*



మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖలో జిల్లాలోని డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ విమెన్ ఎంపవర్‌మెంట్ (డీహెచ్‌ఈడబ్ల్యూ) 05 పోస్టుల ఉద్యోగ నియామకానికి అర్హులైన మహిళా అబ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. స్థానిక ఐడీవోసీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ ఇంటర్వ్యూలు జరిగాయి. మొత్తం 5 పోస్టులకు గాను 96 మంది అభ్యర్థులు హాజరయ్యారు. జిల్లా సంక్షేమాధికారి ఎం.సబిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులకు కాంగ్రెస్‌పార్టీ అండగా నిలుస్తుంది

### -రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టడం ఖాయం

### -మాజీఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**గార్ల, జులై13 ప్రభాతవార్త:** న్యాయబద్దమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మెచేస్తున్న గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికులకు కాంగ్రెస్‌పార్టీ అండదండగా నిలుస్తుందని ఖమ్మం మాజీఎంపి కాంగ్రెస్‌పార్టీ నాయకులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హామీఇచ్చారు. సిఐటియు రాష్ట్రకమిటి పిలుపుమేరకు మండల కేంద్రంలో గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తు ఎనిమిదవ రోజుకు చేరుకున్న సమ్మెశిభిరాన్ని గురువారం బయ్యారం మండల పర్యటనలో భాగంగా వచ్చిన ఖమ్మం మాజిఎంపి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పొంగులెటి శ్రీనివాస్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపరిషత్ మాజిచైర్మన్ కోరం కనకయ్య,లు గార్ల మండలానికి చేరుకొని స్థానిక కాంగ్రెస్ మండలకమిటితో కలిసి సందర్శించి పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా జీపి ఉద్యోగ, కార్మికుల నాయకులతో మాట్లాడి సమ్మెనుద్దేశించి మాట్లాడుతు జీపి ఉద్యోగ, కార్మికులు కుటుంబాలను సైతం వదిలి గత 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేకపోవడం విచారకరమన్నారు. గ్రామాలలోని ప్రజలు రోగాలభారిన పడకుండా నిత్యం పరిసరాలను, డ్రైనేజీకాలువలను శుభ్రం చేస్తు పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారు. పనికితగిన వేతనాలు అందించాలని, నిర్లక్ష్యవైఖరి విడనాడి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాటం చెప్పి కాంగ్రెస్‌పార్టీకి అధికారం పట్టంగట్టనుందన్నారు. కార్మికుల సమస్యల పోరాటానికి కాంగ్రెస్‌పార్టీ అండగా నిలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ, మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, నాయకులు గుండా వెంకటరెడ్డి, మీరాపటాన్, బాదావత్ రవినాయక్, తదితరులు వారి వెంటున్నారు.

**జిపికార్మికుల సమ్మెకు టిఎస్ యుటిఎఫ్, టిఎస్ఎటిఎఫ్ ఆదివాసీ,ల సంఘీభావం:**

గురువారం 8వ రోజుకు చేరుకున్న జిపికార్మికుల సమ్మె శిభిరాన్ని ఉపాధ్యాయ సంఘం టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర గౌరవ అద్యక్షులు మాళోత్ శివనాయక్, టిఎస్ ఎటిఎఫ్ ఆదివాసీ రాష్ట్రఅద్యక్షులు మోకాళ్ళ రాంచంద్రు ఆద్వర్యంలో జిల్లా, మండల నాయకులతో కలిసి సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్మకుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అద్యక్షులు, బి.ఈరు, మండల అద్యక్షులు బి.వీరు, బోజ్య, నరేష్, రాము, తదితరులు వారివెంటున్నారు.

## కూడలిలో అడ్డగోలుగా ఆటోల పార్కింగ్

### అడ్డాల పేరుతో జులుం డ్రైవర్ల ఇష్టారాజ్యాం

### ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న పట్టించుకోని అధికారులు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ మహానగరం నగరం నడిబొడ్డున ఉన్న పోచమ్మమైదాన్ జంక్షన్ అత్యంత రద్దీగల ప్రాంతం. ఈ కూడలిలో అత్యధిక రద్దీతో పాటు వ్యాపార సముదాయాలు కలిగి ఉన్న ప్రాంతం అయినందున వాహనాలతో కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ క్రమంలో రోడ్డుపైనే పెద్ద కొంతకాలంగా ఆటో స్టాండ్ అడ్డాల పేరుతో ఆటో డ్రైవర్లు ఆటోలు, అడ్డగోలుగా వ్యాపార సముదాయాలు ముందుర అలాగే జంక్షన్లో తమకు ఇష్టం వచ్చినట్లుగా ఆటోలను నిలుపుదల చేస్తూ మరి కొంత మంది డ్రైవర్లు మద్యం సేవించి వచ్చిపోయే వాహానాలకు, పాదచారులకు ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ముఖ్యంగా రోడ్డుపైన ఉన్న దుకాణ సముదాయాలకు వినియోగదారులు రాకుండా ఇబ్బందులు కలిగిస్తున్నారని స్థానికులు మొరపెట్టుకున్న ట్రాఫిక్ అధికారులు మొక్కుబడిగా పర్యవేక్షించడం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం పరిపాటిగా మారింది. గతంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రోడ్డు పక్కన రెండు ఆటోల కన్న మించి నిలుప రాదన్న నిబంధనలకు తుంగలో తొక్కి వరంగల్ పోచమ్మ మైదానం జంక్షన్‌లో విచ్చలవిడిగా ఆటోలు నిలుపుతూ అడ్డాల పేరుతో దుకాణదారులపై దుర్భాషలాడుతూ, ఝులుం చూపిస్తున్నారు. కూడలిలో వచ్చిపోయే వాహానాలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నప్పటికి సంబంధిత అధికారులకు ఫోటోలతో సహా ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోకపోవడం లేదని స్థానిక ప్రజలు వ్యాపారస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో మండి బజార్ నుండి స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ స్థలాలు లేక రోడ్డు మీదనే అడ్డగోలుగా కార్లు, టూ వీటర్స్ పార్కింగ్ చేస్తూ మరి ముఖ్యంగా చౌరస్తాలో టిఫిన్ సెంటర్ల తోపుడు బండ్లు చిరు వ్యాపారులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పట్టించుకునే నాథుడే లేదని నవరంగలో పెరుగుతున్న ట్రాఫిక్కును నియంత్రించడం పట్ల అధికారులు చొరవ చూపడం లేదని బహిరంగ విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజలకు వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు కాస్తయినా సంబందించి నిబంధనలకు విరుద్ధంగా నగరంలో రోడ్డుకు ఇరువైపులా విచ్చలవిడిగా పార్కింగ్ ఆటోలు అడ్డగోలుగా నడీ రోడ్డుపైనే పార్కింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.





## ఆయిల్‌ఫామ్ నర్సరీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### - ఉద్యానవన శాఖ హనుమకొండ జిల్లా

**ప్రభాతవార్త- హన్మకొండ:**

గురువారం హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ జిల్లాకు కేటాయించబడిన ఆయిల్‌ఫాం కంపెనీ అయినటువంటి కేఎస్‌బయో సైన్సెస్ వారి నర్సరీని సందర్శించారు. నర్సరీలో మొక్కలు పెంపకం, రైతుల వివరాలు రాయితీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నర్సరీలను తిమ్మాపూర్‌లో 10 ఎకరాలలో సెంట్రల్ జైలు ఆవరణంలో 21 ఎకరాలలో నిర్వహిస్తామని తెలిపారు. నర్సరీలలో మొక్కలను పెంచడానికి అవసరమైన విత్తనాలను కోస్టారికా, ఇండోనేషియా నుండి దిగుమతి చేయడం జరుగుతుందని, దిగుమతి చేసిన విత్తనాలను మొదట షెడ్ నెట్ కింద నాలుగు నెలలు పెంచి, ఆ తర్వాత నాలుగు నెలల వయసున్న మొక్కలను బయట సెకండరీ నర్సరీలో 8 నెలలు పెంచిన మొక్కలను రైతులకు రాయితీపై సరఫరా చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఆర్. శ్రీనివాస్‌రావు, ఉద్యానవన అధికారులు ఎస్.శంకర్, బి.మానస, కేఎస్ బయోసైన్సెన్ కంపెనీ ప్రతినిధులు, పీవీ కుశాల్‌రెడ్డి, నర్సరీ యజమానులు, సెంట్రల్ జైలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేసీఆర్

**- పేదలను విద్యకు దూరం చేసే కుట్రలు చేస్తున్న పాలకులు**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**




*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:* పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్తను సీఎం కేసీఆర్ బ్రష్టు పటిస్తున్నాడని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో వివిధ రాష్ట్రాలు విద్యారంగానికి 15 శాతానికి పైగా నిధులు కేటాయిస్తుంటే రాష్ట్రంలో మాత్రం కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిస్తూ బహుజన బిడ్డలను విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మన ఊరు మన బడి గురించి గొప్పలు చెప్పుకుంటూ మసిపూసి మారేడు కాయ చేస్తున్నారన్నారు. రాష్ట్రస్థాయిలో విద్యకు బడ్జెట్‌లో 20 శాతం కేటాయింపులు ఉండాలని కొఠారి కమీషన్ సూచిస్తే 9 ఏండ్లుగా బడ్జెట్‌లో కేవలం 6 శాతం నిధులను మాత్రమే కేటాయిసునతన్నారని, 9 ఏండ్లలో స్కూళ్లలో మౌలిక సదుపాయాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు, కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వం విద్యను పరిరక్షించి ప్రైవేట్ విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, వంగా రవిశంకర్, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్ పాల్గొన్నారు.




## క్రీడా పాఠశాలలో ప్రవేశాల ఎంపిక పోటీలు వాయిదా

*కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర క్రీడల పాఠశాలలో 4,5 తరగతుల్లో ప్రవేశాల కోసం జరగాల్సిన జిల్లా స్థాయి ఎంపికలను వాయిదా వేస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ప్రకాశం స్టేడియంలో జరగాల్సిన ఈ ఎంపికలు వర్షం కారణంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఎంపికలను 19వ తేదీన బాలురకు, 20వ తేదీన బాలికలకు పోటీలు ఉంటాయని, ఈ విషయాన్ని గమనించాలని చెప్పారు.

## పెద్దమ్మతల్లికి సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:*



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లికి గురువారం సువర్ణ పుష్పార్చన చేశారు. అమ్మవారికి 108 సువర్ణ పుష్పాలతో వైభవంగా సువర్ణ పుష్పార్చన చేశారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, గంధం వెంగళరావులు పాల్గొన్నారు. ఈ నెల 16న ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పోడుభూముల పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలి

*పాల్వంచ, జూలై 13 - ప్రభాతవార్త:* పోడు భూముల పట్టాల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్క రైతుకు పోడు పట్టాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలని సేవాలాల్ సేన కోర్ కమిటీ చైర్మన్ ధరావత్ ప్రేమ్‌చంద్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం ఏఎంసీలో జరిగిన సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సేవాలాల్ సేన సంఘం పోరాట ఫలితంగా పోడు భూములకు పట్టాలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల కోసం ధరఖాస్తు చేసుకున్న ప్రతీ రైతు భూములకు ప్రతీ ఎకరాకు సర్వే చేసి అందులో అరకొర భూములను పట్టాలు చేసి ఇచ్చారు కాబట్టి ప్రతీ రైతు పేరు మీద ఎంత అయితే భూమిని సర్వే చేశారో ఆ భూమి మొత్తం ప్రతీ రైతుకు పోడు పట్టా చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుగులోత్ భద్రు నాయక్, లావుడ్యా వెంకటేష్ నాయక్, మాలోత్ పూల్‌సింగ్ నాయక్, బానోత్ నాగరాజు నాయక్, ధరావత్ కృష్ణ నాయక్, హుస్సేన్ నాయక్, సీతారాం నాయక్, బానోత్ రాంబాబు నాయక్, ప్రసాద్ నాయక్‌లు పాల్గొన్నారు.



## గెస్టు లెక్చరర్లను రెన్యువల్ చేయాలి

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 13 - ప్రభాతవార్త:*



సింగరేణి మహిళా జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్టు లెక్చరర్లను వెంటనే రెన్యువల్ చేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ కోరారు. ఈ మేరకు డైరెక్టర్(పా)కు వేడుకున్నారు. జూనియర్, డిగ్రీ కాలేజీల్లో గెస్టు లెక్చరర్లు 95 శాతం రిజల్టు తీసుకొచ్చి ప్రతీ సంవత్సరం విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి గెస్టు లెక్చరర్లు కష్టపడుతున్నారని, ప్రతీ సంవత్సరం వారిని ఇంటర్వ్యూలు, డెమోల పేరుతో వేదింపులతో గురి చేస్తున్న సింగరరేణి ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ నికోలస్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## కూలీలైన్ హైస్కూల్ సమస్యలు అధికారులకు పట్టావా.?

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 13 - ప్రభాతవార్త:*



కూలీలైన్ హైస్కూల్ సమస్యలు అధికారులకు పట్టవా అని భారత విద్యార్థి ఫెడరేషన్ కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కూలీలైన్ హైస్కూల్ పాఠశాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో గుర్తించిన సమస్యలు గూర్చి ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి మందా నాగకృష్ణ మాట్లాడుతూ... కూలీలైన్ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పాఠశాలను తరగతి గదులన్నీ గోడలు పెచ్చులూడాయని, పాకురు పట్టి బిల్డింగ్ పైకప్పు రేకులు కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయులు ఉండే స్టాఫ్ రూం, ల్యాబ్స్ మొత్తం కురుస్తున్నాయని, క్రీడా మైదానంలో నీళ్ళు ఆగాయని, తరగతి గదుల తలుపులు పగిలిపోయాయని షాట్‌సర్క్యూట్ అయి గోడలు షాక్ కొడుతున్నాయని, అధికారులకు ఈ పాఠశాల నుంచి అనేక సార్లు విన్నవించిన కనీసం స్పందించడం లేదని అన్నారు.

## స్వచ్ఛందంగా అనాధాశ్రమంను నిర్వహించడం అభినందనీయం

*కొత్తగూడెం లీగల్, జూలై 13 - ప్రభాతవార్త:*




పట్టెడన్నం దొరకని పండుటాకులను 'నా' అనే వారు లేని అనాథలను చేరదీయడంతో పాటు స్వచ్ఛందంగా అనాధాశ్రమంను నిర్వహించడం అభినందనీయమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. హెడ్డాఫీస్ ఎదురుగా ఉన్న ఛమన్‌బస్తీ, కొత్తగూడెంలోని ముత్తబాయి మెమోరియల్ శ్రీ జ్యోతి అనాధాశ్రమంను గురువారం ఆమె సందర్శించారు. వృద్ధులకు, మానసిక వికలాంగులకు అందుతున్న కనీస సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛంద సేవలో అతని భార్య, పిల్లలు కూడా పాలుపంచుకుంటున్నారని నిర్వాహకుడు పిట్టల రవీందర్ న్యాయమూర్తికి తెలిపారు. వృద్ధాశ్రమంను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వృద్ధులకు భోజనవసతులను సరైన విధంగా అందేలా చూడాలని నిర్వాహకుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పురుషోత్తంరావు, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నిరంజన్‌రావు, అసిస్టెంట్ కౌన్సిల్ నాగస్రవంతి, జ్యోతి విశ్వకర్మ, న్యాయవాది మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్థిక దోపిడీని అడ్డుకుంటాం

**- వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వీరస్వామి**

*కొత్తగూడెం టౌన్, జూలై 13 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థపై పెత్తనం చెలాయిస్తూ సంస్థ సొమ్మును కార్మిక కష్టార్జితాన్ని దోచుకుంటుందని ఈ ఆర్థిక దోపిడీని అడ్డుకోకుంటే మన సంస్థ దివాళా తీసే ప్రమాదం ఏర్పడుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏరియా కార్యదర్శి గనిగళ్ల వీరస్వామి పేర్కొన్నారు. స్థానిక శేషగిరిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీకేవోసీ ప్రారంభం చేయకుండా సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. తక్షణమే ఓసీ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో కొత్తగూడెం ఏరియా ఎదుర్కోబోయే సమస్యలపై వివరిసూనత ఏరియాను కాపాడుకోవడానికి ఏఐటీయూసీ సిద్దంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, మల్లికార్జున్, కత్తెర రాములు పాల్గొన్నారు.

# బాల్యంపై బరువు

**పెరుగుతున్న పుస్తకాల మోత.**

**ప్రవేటుస్కూళ్ల విద్యార్థులకు మరింత బ్యాగుల బరువు**

**అధిక బరువుతో వంగిపోతున్న విద్యార్థులు**

కరకగూడెం,ప్రభాతవార్తః

బాల్యం భవిషత్తుపై పుస్తకాల భారం పెరుగుతుంది.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమసొంత సిలబస్‌తో పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్ సంఖ్య పెంచేస్తున్నాయి. దీంతో బ్యాగుల బరువు మోయలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పుస్తకాలకు తోడు,టిఫిన్ బాక్స్,వాటర్ బాటిల్, బూట్లు తదితర వస్తువులు మరింత భారంగా మారుతున్నాయి. పిల్లల బాధ చూడలేక పాఠశాలవరకు బ్యాగులను మోసుకెళ్లి దిగబెట్టి వస్తున్నారు.పుస్తకాల బరువుపై ప్రభుత్వం ఐదేళ్ల క్రితమే మార్గదర్శకాలు జారీచేసినప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. ప్రతి ఏడాది మాదిరిగానే కొనుగోలు చేయాల్సిన పాఠ్యపుస్తకాలు. నోట్‌బుక్స్ జాబితాను తల్లి,దండ్రులకు ఇస్తున్నారు. దీంతో విద్యార్థులకు పుస్తకాల మోత తప్పేపరిస్థితి కనిపించడం లేదు.

### పెరిగిన పుస్తకాల బరువు

పినపాక నియోజకవర్గంలో ప్రభుత్వ గుర్తింతపు పొందిన ప్రవేటు పాఠశాలలు 35నుంచి 40 వరకు ఉన్నాయి సుమారు.వీటిలో వందలాది మంది విధ్యార్థులు చదువుతున్నారు.ఈ పాఠశాలల్లో ఒకప్పుడు 6 సబ్జెక్టులకు6 నోట్ బుక్స్‌తోపాటు ఒక రఫ్‌బుక్ ఉండేది.కానీ ఇప్పుడు సబ్జేక్టుకు ఒక రఫ్ బుక్‌తోపాటు గైడ్లు డ్రాయింగ్ స్క్రాప్ బుక్స్‌తో పాటు.రికార్డులు డైరీలని స్కూల్ బ్యాగుల్లో కిలోల కొద్ది పుస్తకాలు మోసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది.ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు 6 నుంచి 12 కిలోల బరువైన



బ్యాగులు,ఉన్నతపాఠశాల విద్యార్థులు 12 నుంచి 17 కిలలో బ్యాగులను, ప్రతిరోజు వీపుమీద మోస్తున్నారు రోజు ఇంతింత బరువులు మోయడంతో 1,2 అంతస్తుల మేడలు ఎక్కి క్లాస్ రూమ్ వరకు వెళ్లడం కారణంగా చాలా మంది పిల్లలు ,వెన్ను నొప్పి జాయింట్,కీళ్ల నెప్పులతో బాధ పడుతున్నారు.ఇది విద్యార్థుల శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది.

### ప్రభుత్వ మార్గదర్శకాలివే

చిన్నారులకు కిలోలకొద్ది బ్యాగుల మోతను తగ్గించేలా రాష్ట్ర విద్యాశాఖ 2017లో మార్గదర్శకాలు జారీ చేసింది.వాటి ప్రకారం 1,2 తరగతుల పుస్తకాల బరువు బ్యాగుతో సహా 1.5 కిలోలు మాత్రమే ఉండాలి.ప్రస్తుతం మణుగూరు డివిజన్‌లోని పాఠశాలల్లో నర్సరీ,ఎల్కేజీ, యుకేజీ,1,2 తరగతుల పిల్లల బ్యాగులు సుమారు 8 నుంచి 12 కిలోల బరువుంటున్నాయి. 3,4.5 తరగతులకు 3 కిలోలు,6,7 తరగతులకు 4 కిలోలు,8,9,10 తరగతులకు 4.5 నుంచి 5 కేజీల వరకు మాత్రమే బరువుండాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.ఈ నిభందనలకు గత విద్యాసంవత్సరం నుంచి అమలు చేయాల్సిన అవసరమున్నప్పటికీ యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు.ఈ సారైనా ఈ మార్గదర్శకాలు అమలు చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరుతున్నారు.

### అమలు చేయాల్సిందిలా

ఆరు ఏడు తరగతులకు 3 లాంగ్వేజ్ బుక్స్ తో పాటు గణిత,సామాన్య,సాంఘీక,సహా మెత్తం 6 పుస్తకాలే ఉండాలి.8,9,10వ తరతులకు ఈ ఆరు పుస్తకాలతో పాటు జీవశాస్త్రం కలిపి 7 పాఠ్యపుస్తకాలు ఉండాలి.ప్రతి సబ్జెక్టుకు 200 వందల పేజీల నోట్‌బుక్ మాత్రమే ఉపయోగించాలి,వాటిని ఎఫ్‌ఏలకు.స్లిప్ టెస్టులకు వినియోగించాలి.ఇవికూడా రోజు తీసుకరావాల్సిన అవసరం లేదు.పాఠ్యంశాల చివరన ఉన్న ఎక్సర్‌సైజులను ఉపాద్యాయుల పర్యవేక్షణలో పాఠశాలల్లోనే పూర్తి చేయాలి. ఇందుకోసం ప్రత్యేక పీరియడ్‌లను కేటాయించాలి. 6 నుంచి 10 వతరగతి విద్యార్థులకు హోమ్‌వర్క్‌కోసం ఒక్కో సబ్జెక్టుకు ఒక్కోరోజు కేటాయించేలా ప్రణాళిక ఉండాలి.ఏ సబ్జెక్టుకు ఏరోజు అనేది ఉపాద్యాయులు ఏ ఏ పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ తెచ్చుకోవాలో టీచర్లు ముందుగానే చెప్పాలి.స్టేట్ సిలబస్ అమలు చేసే అన్ని పాఠశాలలు రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ మండలి నిర్ణయించిన పుస్తకాలే వినియోగించాలి.అంతకుమించి అదనపు పుస్తకాలు ఏవీ ఉపాయోగించకూడదు..



## సీఎంపీఎఫ్‌పై సమీక్షా సమావేశం నిర్వహణ

ఇల్లెందు, ప్రభాతవార్త :

సీఎంపీఎఫ్, పెన్షన్ ఉద్యోగులు, యాజమాన్య వాటా రికవరికీ సంబంధించి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో గురువారం సమీక్షా సమావేశాన్ని ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ నిర్వహించారు. ఈ సమావేశానికి కొత్తగూడెం రీజియన్ సీఎంపీఎఫ్ ఇన్స్‌స్పెక్టర్ పి.చిరంజీవి హాజరై మాట్లాడుతూ యాజమాన్య వాటాలు, నెలవారీగా సంబంధిత కాంటాక్టు ఏజెన్సీలు, అద్దె వాహనాల యజమానుల నెవారీ బిల్లు రికవరీ చేసే నివేదికలు సకాలంలో అందజే యాలన్నారు. సీఎంపీఎస్ చట్టాలలో ఉన్నటు వంటి నిబంధనలు పాటిస్తూ సకాలంలో నివేది కలు అందిస్తున్నామని జీఎం తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాక రరావు, ప్రాజెక్టు అధికారలు బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లద్, డీజీఎం పర్సనల్ జీవీ మోహా న్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, డీజీఎం వర్క్‌షాప్ విజయ శేఖర్‌బాబు, ఎస్ఈ పర్చేజ్ దిలీప్ కుమార్, డీజీఎం సర్వే బాలా జీ నాయుడు, డీవైపీఎంలు శ్రీహరి, కృష్ణ పాల్గొన్నారు.

## వర్షాల రాకతో రైతుల్లో ఆనందం



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 13

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ఆరంభమై 40 రోజులు దాటుతున్నా సకాలంలో వర్షాలు కురవక ఆందోళన చెందుతున్న మండల రైతులకు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో మండలంలోని అనేక పంచాయతీల్లో రైతులు మెట్ట పంటగా పత్తి సాగుచేయడంతో పాటు వర్షాధార మాగాణి భూములలో వరినాట్లు వేసే క్రమంలో విత్తనాలు చల్లారు. గత కొన్ని నెలకొన్న వర్షాభావ పరిస్తితులతో సాగు చేసిన విత్తనాలు మొలకెత్తుతాయో లేదోనని నిరాశ చెందిన రైతులకు ఇటీవల కురు స్తున్న వర్షాలు పంటల సాగుపై ఆసక్తి కనబ రుస్తున్నారు. బుదవారం సాయంత్రం, గురు వారం ఉదయం సుమారు 3 గంటలకు పైగా భారీ వర్షం కురిసింది. మండల పరిదిలోని పలు ప్రధాన చెరువులు, కుంటలలో వరద నీరు చేరుకోవడంతో పాటు నక్కలవర్రె, బుగ్గవాగు ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాలలలో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరం చేసారు.

మండలంలో ప్రధానంగా పత్తి,వరి, మొక్కజొన్న ప్రధాన పంటలుగా సాగుచేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా మిర్చి ధర 20వేల రూపాయలు ఉండటంతో రైతులు అధి కంగా మిర్చి తోటల సాగువైపు మొగ్గు చూపుతున్నారు గతంలో పంటలకు సరైన ధరలు లేక జమాలు సుబాబుల్ సాగు చేసిన రైతుల వాటిని తొలగించి మిర్చి పంటకు దుక్కులు దున్నుతున్నారు.

ఈ వ్యవసాయ సీజన్‌లో ఆశాజనకంగా ఉండటంతో రైతుల్లో మెట్ట పంటలతో పాటు చిరు దాన్యాల సాగుపై కూడా ఆసక్తి కనబరుస్తున్నారు.



## సీసీ కెమెరాల ఏర్పాటు కోసం జిల్లా పోలీస్‌శాఖకు రూ.20 లక్షలు

**- చెక్కును అందజేసిన బీటీపీఎస్ సీఈ బిచ్చన్న**

కొత్తగూడెం క్రైం, జూలై 13 – ప్రభాతవార్త:

జిల్లాలో సీసీ కెమేరాల ఏర్పాటు కోసం జిల్లా పోలీస్ శాఖకు రూ.20 లక్షల చెక్కును భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం అందజేసింది. ఈ మేరకు గురువారం ఎస్పీ వినీత్‌కు బీటీపీఎస్ సీఈ బిచ్చన్న చేతుల మీదుగా ఈ చెక్కును అందించారు. నేర నియంత్రణను చేదించడంలో కీలకంగా మారిన సీసీ కెమేరాల ఏర్పాటుకు పోలీస్‌శాఖకకు సహకరిస్తున్న బీటీపీఎస్ యాజమాన్యానికి ఈ సందర్భంగా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. అత్యాధునిక, సాంకేతికతతో రూపుదిద్దుకున్న సీసీ కెమేరాలను ఏర్పాటు చేస్తామని అన్నారు. నేరాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి వీలైనంత త్వరలోనే సీసీ కెమేరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు, బీటీపీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పాం సాగుకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం

**రైతులకు ఆయిల్‌పాం సాగు మంచి లాభసాటి**

**ఆయిల్‌పాం సాగుతో రైతులకు ఉజ్వల భవిష్యత్తు**

**ఎమ్మెల్యే రేగా**

కరకగూడెం,ప్రభాతవార్తః



రైతులకు దీర్ఘ కాలంగా ఆదాయం అందించే ఆయిల్‌పాం సాగుపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు అన్నారు.గురువారం కరకగూడెం మండలం కుర్నవల్లి గ్రామంలో తన సొంత పొలంలో ఆయిల్‌పాం మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆయిల్‌పాం సాగుతో రైతులకు భరోసా కలుగుతుందన్నారు.ప్రస్తుతం తెలంగాణలో ఆయిల్‌పాం సాగు రైతులకు మంచి లాభసాటిగా ఉన్నదని సాగుకు ప్రభుత్వం అనేక సబ్సిడీలు అందిస్తున్నదని ఆయన తెలిపారు.ఎరువులు డ్రిప్‌లపైన రాయితీలను ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.రైతులకు ఉజ్వల భవిష్యత్తు అందాలన్నదే ప్రభుత్వం లక్ష్యంతో పెద్దఎత్తున ఆయిల్‌పాం పంటసాగును లక్ష్యంగా నిర్దేశించిందన్నారు.ఆయిల్‌పాం పంటసాగుతో రైతులకు భవిష్యత్తు ఉంటుందని ఒక్కసారి పెట్టుబడి పెడితే 30 ఏళ్ల క్రమం తప్పకుండి స్థిరాదాయం వస్తుందని ఆయన తెలిపారు.

## అశ్వాపురంలో బోనాల సందడి

అశ్వాపురం,జులై13,ప్రభాతవార్త.



ఆషాడమాసం ఏకాదశిని పురస్కరించుకొని గురువారం అశ్వాపురం కాలువబజార్‌లో వున్న షిరిడి సాయినాధుని ఆలయ ధర్మకర్త సత్యప్రకాష్ దంపతుల ఆధ్వర్యంలో మహిళలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు.మేళతాళాలు,డప్పు వాయిద్యాల నడుమ మహిళలు బోనమెత్తుకొని భక్తిశ్రద్దలతో ఆలయ సమీపంలోని బొడ్రాయికి బోనాలను సమర్పించారు.ఈ సందర్భంగా సాయినాధుని ఆలయంలో గద్దల వెంకటేశ్వర్లు దంపతులు భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ,ఇసంపల్లి కృష్ణ,కొడారి వెంకటేశ్వర్లు,మడిపల్లి రమేష్,మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# సత్తుపల్లికి పాలిటెక్నిక్ కళాశాల మంజూరు

## సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి పనుల విషయమై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పలు మార్లు కలిసి వినతులు సమర్పించడం జరిగింది. దీనిలో భాగంగా సత్తుపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు సీఎం కేసీఆర్‌కు దృష్టికి పలు మార్లు తీసుకెళ్లడంతో సీఎం అనుమతులు జారీ చేస్తూ తదుపరి చర్యలకు టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందని ఎ మ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. సత్తుపల్లికి పాలిటెక్నిక్ కళాశాల అందుబాటులోకి రావడంత విద్యార్థులకు పాలిటెక్నిక్ విద్య అందుతుందని అందరికీ ఇంజనీరింగ్ విద్య అందుబాటులోకి వస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేసి స్వయంగా ఉపాధితో పాటు ఉద్యోగావకాశాలు కూడా అందిపుచ్చుకునేందుకు సరైన అవకాశాలు ఉంటాయని అన్నారు. కళాశాల ఏర్పాటుతో పాటు కోర్సుల, సిబ్బంది, ఇతర సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వమే సమకూరుస్తుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు.

# జోరు వాన..



## స్తంభించిన జనజీవనం లోతట్టు ప్రాంతాలు జలమయం చెరువులను తలపిస్తున్న ప్రధాన వీధులు

**అశ్వారావుపేట రూరల్, జూలై 13 ప్రభాతవార్త:** అల్పపీడన ప్రభావంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గురువారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం పడటంతో జనజీవనం స్తంభించిపోయింది. వర్షాలు పడుతున్న క్రమంలో పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెరువులకు భారీగా వరద నీరు చేరడంతో జలకళ సంతరించుకుంది. వాగులు వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయి. విస్తారంగా వర్షాలు కురుస్తున్న క్రమంలో పంట పొలాలకు భారీగా వర్షపు నీరు చేరుకుంది. దీంతో పంట మడులు చెరువులను తలపిస్తున్నాయి. అశ్వారావుపేట పట్టణంలో లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా కొన్నిచోట్ల రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. పలుచోట్ల అంతర్గతంగా గల మట్టిరోడ్లు బురదమయం కావడంతో ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. పేటమాలపల్లిలో పాఠశాల ప్రాంగణంలోకి వరద నీరు చేరుకోవడం జరిగింది. మండలంలోని వేదాంతపురం గ్రామంలో ప్రధాన వీధులన్నీ



జలమయం కావడంతో గ్రామస్థులు బయటకు రాని పరిస్థితి నెలకొంది. ఇక అశ్వారావుపేట పట్టణంలోని మద్దిరావమ్మగుడి సెంటర్, వడ్డెర బజార్ ప్రాంతాల్లో ఇళ్లల్లోకి వరద నీరు చేరుకుంది. నెహ్రూనగర్ ప్రాంతంలో వర్షం ధాటికి చెట్లు విద్యుత్ వైర్ల పడటంతో అవి తెగిపోయాయి. దీంతో కొంతసేపు విద్యుత్‌కు అంతరాయం కలిగింది. గౌడ బజార్ ప్రాంతంలో వేసిన సిమెంట్ రోడ్ కూడా కనిపించకుండా వరద నీరు ప్రవహించింది. సంత ప్రాంగణం చెరువును తలపించింది. గడచిన 24గంటల్లో అశ్వారావుపేటలో 102.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాబడినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.






# ఎస్‌బిఐటీలో మెగా రిక్రూట్‌మెంట్

## 42మంది విద్యార్థినీలు ఎంపిక

**ఖమ్మం (విద్యావిభాగం), జూలై 13, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని యస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాలలో కాగ్నిజెంట్ కంపెనీ వారు నిర్వహించిన మెగా రిక్రూట్‌మెంట్‌కు 42మంది విద్యార్థినీలు ఎంపికైయ్యారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇందులో సీఎస్‌సీకు చెందిన వారు 26మంది, ఐసీఇకు చెందినవారు 10మంది, ఇఇఇకు చెందిన వారు 6మంది, వారి వార్షిక వేతనం రూ. 3.50లక్షలు లభిస్తాయని, వీటితో కలిపి 2022-23 విద్యాసంవత్సరంలో 293+ ప్లేస్‌మెంట్ సాధించినట్లు తెలిపారు. కళాశాల సెక్రటరి అండ్ కరస్పాండెంట్ డా॥ జి రాత్రి మాట్లాడుతూ.... విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన శిక్షణ తదనంతరం ప్లేస్‌మెంట్ అందించేందుకు కాగ్నిజెంట్ బహుళజాతి కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. మేము విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం అనేక బహుళజాతి కంపెనీలతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ గందం శ్రీనివాసరావు, ఎకాడమిక్ డైరెక్టర్స్ డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ ప్రవీణ్‌కుమార్, డా॥ జి సుభాష్‌చందర్, డా॥ జె రవీంద్రబాబు, టీపీవోలు ఎన్ సవిత, ఎ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# రసాపక హోటల్‌ను ప్రారంభించిన నగర మేయర్ పునుకొల్లు నీరజ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 6వ డివిజన్ ఎన్ఎస్‌పీ గెస్ట్ హౌస్ పక్కన రసాపక హోటల్ గురువారం ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా నగర మేయర్ పునుకొల్లు నీరజ, గౌరవ అతిథులుగా సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు బన్నపాత్రుని అరుణ్ మాట్లాడుతూ.. రాసపాక మల్టీ క్యూసిన్ వెజ్ డెలికేసీ స్వచ్ఛమైన శాఖాహార ఆహారాన్ని ఆర్డర్ చేయడానికి, వన్-స్టాప్, డెస్టినేషన్, సౌత్ ఇండియన్, ఉత్తర భారతీయ, చైనీస్, తాండూర్ వైరెటీలు లభిస్తాయని తెలిపారు.

# అర్హులైన ప్రతీ గిరిజనులకు పట్టాలు పంపిణీని విజయవంతంగా పూర్తి చేశాం



## - జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్

**కొత్తగూడెం, జూలై 13 - ప్రభాతవార్త:** అర్హులైన ప్రతీ గిరిజనులకు సర్వే చేసిన ప్రకారం పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో అటవీ సంరక్షణ, ప్లాంటేషన్ పరిరక్షణ, పోడు పట్టాలు తదితర అంశాలపై నిర్వహించిన ఫారెస్టు ప్రొటెక్షన్ కమిటీ సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు, జిల్లా ఎస్పీ వినీత్, డీఎఫ్‌వో రంజిత్ నాయక్‌లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేశామని, ప్లాంటేషన్ చేసిన మొక్కలు, నూతనంగా అడవులు నరికివేత చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పారదర్శకంగా పోడు భూముల కార్యక్రమంలో సర్వే తదుపరి పోడు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కొన్ని మండలాల్లో ఇంకా ఫారెస్టు భూముల విషయంలో ప్లాంటేషన్ పెట్టకుండా ప్రజలు అడ్డగిస్తున్నందున సంబంధిత పోలీస్ అధికారులు తహసీల్దార్లు ఫారెస్టు సిబ్బంది కో ఆర్డినేషన్‌తో ఆ గ్రామ సర్పంచ్‌లతో కలిసి కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. అనంతరం బదిలీ అయిన డీఎఫ్‌వో రంజిత్ నాయక్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో, జేసీ, ఏఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్టు, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాటికాపరుల సేవా స్ఫూర్తిదాయకం

## కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం, జూలై 13, ప్రభాతవార్త :**



మృతుల కుటుంబీకులకు డెత్ సర్టిఫికెట్ నమోదుకు ప్రోత్సాహం కల్పిస్తూ, మృతదేహాలకు ఖననం చేసిన వెంటనే వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా మరణ నమోదు పత్రాలు అందజేయడం అభినందనీయమని నగరంలోని కాల్వవొడ్డు, మున్నేరు హిందూ స్మశాన వాటిక మహాప్రస్థానంలో 46వ డివిజన్‌కు చెందిన వ్యక్తి ఖనన అంత్యక్రియలకు వచ్చిన కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణకు,కుమ్మరి, కురుమ సంఘం నాయకులకు కాటికాపరి జాంబవంతుడు సొసైటి ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాబు ఆధ్వర్యంలో సభ్యులు మరణ నమోదు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ.... సొంత ఖర్చులు వెచ్చించి పారాలు అందించడమే కాకుండా వృద్ధులకు, అనాధాలకు భిక్షాటన చేసి వారికి అన్నదానం చేస్తున్న కాటికాపరుల సేవా అభినందనీయమన్నారు. కుమ్మరి, కురుమ సంఘం నాయకులు కాటికాపరులు చేస్తున్న సేవ హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు శనిగరం ఉప్పలయ్య, కొత్తపల్లి రాజయ్య, ఊటుకూరి ఆంజనేయులు, మల్లేశం, కురుమ సంఘం నాయకులు దేవర వెంకన్న, కాటం యాదయ్య, కాటికాపరులు వంది వేణు, కె సైదులు, జి చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రైతుసంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప..గడిచిన 8 సంవత్సరాల కాలంలో పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకపోవడం విడ్డూరంగా ఉందని టిడిపిపార్టీ పినపాకని యోకవర్గ నాయకులు చందా మధు ఆరోపించారు.కరకగూడెం మండలం చిరుమళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని బీఆర్ఎస్ నెరవేర్చని బీఆర్ఎస్‌కు ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.

## దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగితే కఠినచర్యలు

*పినపాక,జులై13,ప్రభాతవార్త*



వానాకాలం వరినాట్లు సమీపిస్తున్న నేపథ్యంలో దమ్ము చక్రాలతో రోడ్లపై తిరిగే ట్రాక్టర్ల ఓనర్లు,డ్రైవర్లపై కఠినచర్యలు చేపడతామని ఏడూళ్ళబయ్యారం ఎస్సై ఎస్‌కే నాగూల్ మీరా ఖాన్ హెచ్చరించారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితిలోనూ దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు తారు రోడ్లు ఎక్కవద్దని,తప్పని పరిస్థితిలో దమ్ముచక్రాలకు పట్టాలు అమర్చుకొని ఒకప్రదేశం నుండి మరో ప్రదేశానికి వెళ్ళాలని,పొలంలో నుండి తారు రోడ్డు ఎక్కక ముందే ట్రాక్టరు దమ్ముచక్రాలను మట్టిలేకుండా శుభ్రపరచాలని,అతిక్రమిస్తే చర్యలు చేపడతామని తెలిపారు.

## ఐటీసీ ప్రజల ప్రాణాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మించాలి

*అశ్వాపురం,జులై13,ప్రభాతవార్త.*




బూర్గంపాడు మండలం సారపాకలో ఐటీసీ పేపర్‌బోర్డ్స్ లిమిటెడ్ 8వ ప్లాంట్ విస్తరణలో భాగంగా నేడు చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణలో కలుషిత ప్రాంతాల ప్రజల ప్రాణాలకు,ఆరోగ్యాలకు భరోసానిచ్చే ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇవ్వాలని తెలంగాణ జన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.గురువారం ఆయన పార్టీ జిల్లా నాయకులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి,పిప్పళ్ల శ్రీనివాస్‌తో కలసి విలేకరులతో మాట్లాడుతూ ఐటీసీ పిఎస్‌పిడి ప్లాంట్ విస్తరణలో కలుషిత ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని,స్థానిక యువతకు 60శాతం ఉద్యోగాలు ఇవ్వాలని,ఉచిత విద్య,వైద్యం,తాగునీరు,రోడ్లు,డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని,ఐటీసీకి అనుబంధంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉపాధిజ అవకాశాలు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు.

## సేఫ్టీపై స్పెషల్ డ్రైవ్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సేఫ్టీపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం పీకేఓసీ-2లో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జేవీ రమణ మానిటర్లు, ఇంప్లిమెంటర్ అనే అంశంపై అవగాహన కల్పించారు. తొలుత రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. అధికారులు రాంబాబు, సురేష్‌కుమార్, శంకర్, రాందాస్, భాంగ్య, బాజ్జీ, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని సంఘాలను ఆహ్వానించాలి

### -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా జీఎం వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం కాలపరిమితి ముగిసినందున చర్చలు, కార్మికుల సమస్యలపై నిర్వహించే సమావేశాలకు సింగరేణి ఎన్నికలు నిర్వహించేవరకు అన్ని కార్మిక సంఘాలను ఆహ్వానించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్, బి. వీరస్వామి, రాంనర్సయ్య, మేకల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియమాక పత్రాలు అందజేత

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో నల్గురికి సింగరేణి సంస్థలో కారుణ్య ఉద్యోగ నియమాక పత్రాలను గురువారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఈ కృష్ణయ్య, శ్రీనివాసచారి, సలగల రమేష్, భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, రామేశ్వరరావు, ప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు వి.ప్రభాకర్‌రావు, వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈఆపరేటర్లకు పదోన్నతికి ఇంటర్వ్యూలు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్ వర్క్ షాపు నందు గురువారం కొత్తగూడెం రీజియన్ స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సీ-గ్రేడ్ ఈపీ ఆఫరేటర్లకు బీ-గ్రేడ్ ఈపి ఆపరేటర్లగా పదోన్నతి కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ 15 వరకు ఇంటర్వ్యూలు నిర్వహించన్నుట్లు, తొలిరోజు 22 మందికి అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరైనట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్‌రావును కలిసిన బీఆర్ఎస్ నాయకులు

*పాలకుర్తి, జూలై 13 ప్రభాతవార్త :*

అమెరికాలోని ఫిలడెల్ఫియాలో గల పెన్సిల్వేనియా కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన తానా సభలకు వెళ్లి స్వదేశానికి తిరిగి వచ్చిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కేయూ జేఏసీ వైస్‌చైర్మన్, టీఆర్ఎస్‌వీ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, టీఆర్ఎస్‌వీ నాయకులు జోగు కృష్ణ, కోడం సాయిరాం, కుమారస్వామి, మహేష్, అనిల్ ఉన్నారు.

## వృద్ధాశ్రమానికి టీవీ వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 :*




లయన్స్‌క్లబ్ ఆఫ్ మణుగూరు ఆధ్వర్యంలో పిల్లారిశెట్టి హరిబాబు పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని అమ్మనాన్న వృద్ధాశ్రమానికి టీవీని వితరణగా అందజేశారు. పది వేల విలువగల టీవీని ఛార్టర్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు అందజేసినట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గాజుల పూర్ణచందర్‌రావు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మీరా హుస్సేన్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమయ్య, అండబాల నాగేశ్వరరావు, భూక్యా ప్రసాద్, మంచన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డీసీఎం వెనకకు తీస్తుండగా హమాలీకార్మికుడు మృతి

*చిల్పూర్, జూలై 13 ప్రభాతవార్త :*

డీసీఎం వెనకకు తీస్తుండగా ప్రమాదవశాత్తు ఓ హమాలీ కార్మికుడికి తగిలి మృతిచెందిన సంఘటన మండలంలోని వెంకటాద్రి పేట ప్రభుత్వ పాఠశాల వద్ద జరిగినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలోని శివునిపల్లి గ్రామానికిచెందిన పిట్టల అశోక్(36) గురువారం మధ్యాహ్నం వెంకటాద్రిపేట గ్రామంలో ప్రభుత్వ స్కూల్ లో మధ్యాహ్న భోజనం బియ్యంసంచులు దింపడానికి వచ్చి డీసీఎం వెనకవైపు ఉండి సైడ్ చెప్పుతుండగా ఒక్కసారిగా డీసీఎం వెనకకు రావడంతో అశోక్‌ను డీసీఎం తాకి పాఠశాల ప్రహరీగోడ డీసీఎం బంపర్ మధ్య పడి ఇరుక్కోవడంతో అశోక్ అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఏఎస్ఐ జీవన్‌కుమార్, కానిస్టేబుల్ యాదగిరి, చారి, వీరన్న సంఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అశోక్ మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. కాగా, అశోక్‌కు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారని తెలిపారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడిగా బండారి రాజ్‌కుమార్

*చిల్పూర్, జూలై 13 ప్రభాతవార్త :*



జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడిగా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికిచెందిన బండారి రాజ్‌కుమార్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్, రాష్ట్ర అధ్యక్షులు మోడ రాజు ఉత్తర్వులుజారీచేశారు. ఈసందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులు, పద్మశాలీ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. చేనేత కార్మికులందరికి బీసీ బంధు ఇవ్వాలని ఆయన డిమాండ్‌చేశారు. తనకు పదవీ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చింతకింది కృష్ణమూర్తికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అందమైన చేతివ్రాత అందరికి సాధ్యం

*బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :*

అందమైన చేతివ్రాత రాయడం అందరికి సాధ్యమేనని ప్రముఖ చేతివ్రాత నిపుణుడు, చేర్యాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు మంతపురి గణేష్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం బచ్చన్నపేట ఉన్నతపాఠశాల విద్యార్థులకు గణేష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. పాఠశాలలోని తెలుగు, ఇంగ్లీష్, హిందీ మూడు భాషలలో చేతివ్రాత నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు గాను శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ అందమైన దస్తూరి ద్వారా విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసం, మనోనిబ్బరం పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా చదువుపట్ల శ్రద్ద కలుగుతుందన్నారు. ఈసందర్భంగా గణేష్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం నీలం వేణు, ఉపాధ్యాయులు గట్టు రామచంద్రం గొట్టె కనకయ్య పాల్గొన్నారు.

# రైతుల వ్యతిరేకి రేవంత్‌రెడ్డి..

**- ఇల్లెందు విద్యుత్తు సబ్‌స్టేషన్ ముందు బీఆర్ఎస్ ధర్నా**

**- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**



ఇల్లెందు, ప్రభాతవార్త : రైతులకు వ్యతిరేకంగా మాట్లాడుతూ రైతులను అవమాన పరుస్తూ తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఉచిత విద్యుత్తు అవసరం లేదని, కేవలం మూడు గంటల విద్యుత్తు సరిపోతుందంటూ రాష్ట్ర రైతాంగం పట్ల కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ నిరసిస్తూ ఇల్లెందులోని విద్యుత్తు సబ్‌స్టేషన్ ముందు గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతుల సంక్షేమం, అభివృద్ధికి నోచుకోలేదని ధ్వజమెత్తారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా అందిస్తూ ఆరుగాలం కష్టపడే రైతులకు 24 గంటల విద్యుత్తును వ్యవసాయానికి ఉచితంగా ఇస్తున్నారన్నారు. రైతులపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఏఎంసీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. దీనిని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి గుర్తించాలన్నారు. రైతుబంధు, రైతుబీమాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఉన్నాయా అని ప్రశ్నించారు. రైతుల మీద చిత్తశుద్ధి ఉంటే ఉచిత ఎరువుల పంపిణీ చేపట్టడం లేదేంటని అన్నారు. రైతన్నలకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందించడాన్ని దండగ అని అనడం కేవలం మూడు గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించడం ఎంత వివక్ష ఉందో అర్థం అవుతుందన్నారు. ధర్నా అనంతరం విద్యుత్తు సబ్‌స్టేషన్ ముందు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, పార్టీ మండల అధ్యక్షుడు శీలం రమేష్, సుభాష్‌నగర్ సర్పంచి వల్లాల మంగమ్మ, పార్టీ ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, నెమలి ధనలక్ష్మి, ఎస్‌కే పాషా, దేరంగుల పోశం, ఆళ్ల నాగేశ్వరరావు, మేకల శ్యామ్, గిన్నారపు రాజేష్, రాచపల్లి శ్రీను, వారా రవి, సయ్యద్ ఆజాం, కృష్ణ, గిన్నారపు రవి, సనా రాజేష్, కరెంట్ శ్రీను, పాలడుగు రాజశేఖర్, చాంద్‌పాషా, నిఖిల్, కొక్కు సరిత, గంధ్రతి చంద్రావతి, భాగ్యలక్ష్మి, తాండ్ర నాగరాజు, పూదూరి లక్ష్మీనారాయణ, కుక్క రాము, దుంపటి కృష్ణ, రామునాయక్, ఈదుల ముత్తయ్య, సదానందం, వల్లాల నర్సయ్య, సదరం మహేష్‌బాబులు పాల్గొన్నారు.





## జోరువానలో పట్టణంలో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్



ఇల్లెందు, ప్రభాతవార్త : జోరువాన కురుస్తున్నా, పట్టణంలో వర్షపు నీరు ఎక్కడనా నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారో పరిశీలించేందుకు ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలిలు గురువారం వేకువ జామున పర్యటించారు. చెత్తను డ్రైనేజీలో వేయడంతో పేరుకు పోయి వర్షపు నీరు రోడ్డుపైకి వచ్చి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఎవరూ డ్రైనేజీలో వేయొద్దని కోరారు. వేకువజాము నుంచి ఇల్లెందు పట్టణంలో జోరుగా వర్షం కురుస్తుంది. ఆ వర్షంలోనే డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించేందుకు పట్టణంలోని పలువార్డులను ఆయన కలియ తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను డ్రైనేజీలో వేయడం వల్ల పూర్తిగా కూరుకు పోయి వర్షపు నీరు ప్రవహించే అవకాశం లేదని, దీనితో రోడ్డుపైకి వస్తున్నాయని అన్నారు. పట్టణ ప్రజలు ఎవరూ డ్రైనేజీలో చెత్త వేయొద్దని వేడుకున్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని వర్షాకాలంలో కాస్త జాగ్రత్తలు పాటించాలని కోరారు. వారి వెంట రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, ఏవో శ్రీనివాసరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రాధాకృష్ణ, జవాన్లు అంజద్, ప్రకాష్‌లు ఉన్నారు.

## జీఎంను సన్మానించిన గ్రంథాలయ ఛైర్మన్



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జాన్ ఆనంద్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా, పూలబొకేతో సత్కరించారు. సింగరేణి సంస్థకు పుట్టినిల్లు ఇల్లెందు అభివృద్ధికి తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన జీఎం సహకరిస్తామని తెలిపారు. ఆయన వెంట తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లెందు బ్రాంచ్ ఉపాధ్యక్షులు సుదర్శనం రంగనాథ్ ఉన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. హతిరాంనాయక్ గురువారం డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గత 8రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెల్త్ కార్డు మంజూరు చేయాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు పూల్సింగ్‌నాయక్, రాంజీనాయక్, మండల జేపీసీ ఛైర్మన్ మూడ్ బిచ్చు , జేపీసీ కన్వీనర్ సిరికొండల నాగేశ్వరావు, మహేష్, వీరన్న, బాలు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగి దంపతులకు దక్కిన అరుదైన గౌరవం



ఇల్లెందు, ప్రభాతవార్త : సామాజిక సేవా రంగంలో అందించిన సేవలకు ఇల్లెందు జేకే కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి విజయ సుందర్ దంపతులకు ఇండియన్ గ్లోరి అవార్డ్ వరించింది. హైదరాబాద్ తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో జరిగిన ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా సినీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా విజయ సుందర్ దంపతులకు శాలువా కప్పి అవార్డుతో సత్కరించారు. ప్రముఖ నటులు రాజేంద్రప్రసాద్, అదిరే అభి, సంపత్‌రెడ్డి, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఆర్‌సిఎం రాజు, దుర్గ ఎల్లమ్మ, ఉపాసకురాలు ఆకుల జయశ్రీ, మా అసోసియేషన్ ఈసీ సభ్యుడు ఎంఆర్ ధైదరి వడ్లపల్లి, రాజేంద్రరాజు కాంచనపల్లి, శ్రీలక్ష్మి, సురేఖ తదితరులు చేతుల మీదుగా ఇండియన్ గ్లోరి అవార్డును ప్రధానం చేశారు. తమ సొంత ఖర్చులతో విజయ సుందర్ దంపతులు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా మనం ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ చక్రవర్తి, జనరల్ సెక్రటరీ రచయిత అభిరామ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. విజయ సుందర్ దంపతులకు అవార్డు రావడం పట్ల ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ఏపూరి బ్రహ్మం, దాసరి రాజారామ్, సాయిరి రాజేశ్వరరావు, దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఎండీ నజీర్ అహ్మద్, శంషుద్దీన్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## రహదారికి సీసీ రోడ్డు మంజూరు చేయండి



టేకులపల్లి, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బ్రహ్మం గారి గుడి వీధి బజార్లో వర్షానికి జలమైన రోడ్లకు అధికారులు పాలకులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు గురువారం కోరారు. మారోడ్డును బాగు చేయాలని, చిన్న వర్షం వచ్చినా ఇబ్బందులకు గురిఅవుతున్నామని , వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి నిత్యం మండలంలోని చుట్టు ప్రక్కల వారు అనేక మంది భక్తులు వస్తూ ఉంటారని అన్నారు. అధికారులు,పాలకులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలని వేడుకుంటున్నారు.

## ఏకగ్రీవంగా ఎంపికైన ఉద్యోగిని అభినందించిన జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి సంస్థలో ఎగ్జిక్యూటివ్ క్యాడర్‌లో ఉన్న ఖాళీల భర్తీ కోసం అంతర్గత ఉద్యోగులకు ఇటీవల నిర్వహించిన అసిస్టెంట్ ఇంజనీర్ సివిల్ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఎంపికైన ఎజ్జు పప్పీ ప్రజ్వలను ఏరియా జీఎం జాన్ ఆనంద్ అభినందించారు. ఆయన మాట్లాడుతూ అంతర్గత ఉద్యోగులు సంస్థలో గల ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి సింగరేణి అనేక అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఎజ్జు పప్పీ ప్రజ్వల మొదటగా 2019లో తండ్రి లక్ష్మీనారాయణ కారుణ్య నియామకంలో బదిలీ వర్కర్‌గా ఎంపికై 2023లో నిర్వహించిన ఎంపికలో ఎంపికవ్వడం హర్షనీయమన్నారు. మిగతా ఉద్యోగులు కూడా సంస్థ అదిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయి ఉద్యోగాలకు ఎంపిక కావాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏరియాలోని గనులు, విభాగ అధిపతులు కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా రక్షణాధికారి పి.శ్రీనివాస్, ఏజీఎం ఐడీ ఎం.గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ ప్రభాకర్‌రావు, పీవో బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం సర్వే బాలాజీనాయుడు, డీవైపీఎం శ్రీహరి, ప్రణతి, శ్రీదేవి పాల్గొన్నారు.

## దళితబంధు అములుపై వివక్ష

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు మాలలకు సక్రమంగా చెందడం లేదని మాలలకు సమాన పద్ధతి ప్రకారం తమ వాటా ఇవ్వాలని మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలె పుల్లయ్య డిమాండ్ చేశారు. ఇల్లెందు డివిజన్ మాల మహానాడు అత్యవసర సమావేశం గురువారం ఇల్లెందులో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ వాటా అమలుకై ఈనెల 14న అన్ని ఏరియాల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమకు రావాల్సిన వాటాలో ప్రజాప్రతినిధులు తమకు అనుకూలంగా ఉన్న వారికే ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి దామాశ ప్రకారం మాలలకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు మండల నాయకులు గుర్రం బిక్షపతి, పట్టణ నాయకులు అబ్బూరి సునీల్, బివన్ గోపాల్, వేమూరి సాల్మన్‌రాజ్, మేడిపల్లి బాబూరావు, పందుగ ప్రసాద్, గూడ బాబూరావు, తోకల రవి, బండి మధు, సందా ప్రవీణ్, కాకర్ల జయబాబు, వీరభత్తుల నవీన్, తోకల యేసురత్నం పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



# జోరువానలోనూ జిపి కార్మికుల నిరసన

*దమ్మపేట, జూలై 13 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీ కార్మికులు జోరువానను సైతం లెక్కచేయకుండా 8వ రోజైన గురువారం తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు పందేటి చెన్నారావు మాట్లాడుతూ గత 8 రోజులుగా విధులను బహిష్కరించి సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ రాష్ట్ర పంచాయతీ కార్మికులు కానట్టుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తాడోపేడో తేల్చుకునే వరకూ జోరు వానరాని పిడుగులు పడని, భూకంపం వచ్చిన ప్రాణాలు పోయినా పోరాడతామని అన్నారు. ప్రభుత్వం కనుక ఇంకా కాలయాపన చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రజల సహకారం కూడా తీసుకొని ఇంటింటికి వెళ్ళి మా




సమస్యలు ప్రజలకు వివరిస్తామని అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకూ సమ్మె కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి బసవయ్య, పెరుమళ్ళ రాంబాబు, అన్నవరం, జేమ్స్, సింగు జయలక్ష్మి, యశోద, నర్సమ్మ, వెంకటమ్మ, రామకృష్ణ, నాగు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ యంత్రాలపై ఓటర్లకు అవగాహన

*అశ్వారావుపేట రూరల్, జూలై 13 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల ఓటింగ్ యంత్రాలపై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్లకు ఓటింగ్ యంత్రాలైన కంట్రోల్ యూనిట్(సియు), బ్యాలెట్ యూనిట్(బియు), వివి ప్యాట్‌లు పనిచేయు విధానంపై అవగాహన కల్పించారు. అదే విధంగా వారి యొక్క అనుమానాలను, సందేహాలను ఓటు వేసి నివృత్తి చేసుకునే విధంగా అవకాశం ఉందని కావున ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని జిపి కార్మికుల నిరసన

*అశ్వారావుపేట రూరల్, జూలై 13 ప్రభాతవార్త:*




గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 8వ రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో కార్మికులు ప్రభుత్వ తీరుకు నిరసనగా కళ్ళకు గంతలు కట్టుకొని ప్రదర్శన జరిపి తమ నిరసనను తెలియపర్చారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ పాలకులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తమ జీవితాలతో ఆటలాడుకుంటున్నారని న్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేంతవరకూ పోరాటం ఆపేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాదగిరి వెంకటప్పయ్య, కేసుపాక నర్సింహారావు, మట్లకుంట కామేశ్వరావు, మూల అప్పన్న, వేల్పుల ముత్తారావు, మురళి, కట్ట శ్రీను, విజయ్‌కుమార్, రంజిత్ సింగ్, వరలక్ష్మి, రమాదేవి, స్వప్న, రాధాకృష్ణ, అమూల్య, రాణి, నాగమణి, రాము తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపర్చాలి

### టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ డిమాండ్

*అశ్వారావుపేట రూరల్, జూలై 13 ప్రభాతవార్త:*



అంతర్గత రహదారుల డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని టిపిసిసి సభ్యురాలు వగ్గెల పూజ డిమాండ్ చేశారు. గురువారం తెల్లవారుజామును నుండి ఏకదాటిగా వర్షం పడిన నేపథ్యంలో పట్టణ సమీప పేటమాలపల్లి గ్రామాన్ని వరదనీరు చేరుకుంది. కాగా గ్రామాన్ని సందర్శించిన ఆమె అక్కడ పరిస్థితిని తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా స్థానికులు అధికారులను, పాలకులను డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి కల్వర్టులు నిర్మించమని విన్నవించుకుంటున్నా పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, రమాదేవి, ఏసు, నవీన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి తక్షణమే మాటలను వెనక్కితీసుకోవాలి

*కొడకండ్ల, జూలై 13 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలో, రామవరం, ఏడునూతుల, లక్ష్మక్కపల్లి, మొండ్రాయి గ్రామాల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలపార్టీ అధ్యక్షులు సిందె రామోజీ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ముందు విద్యుత్‌పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డిని తక్షణమే మాటలను వెనక్కి తీసుకోవాలని గ్రామాల్లో నిరసన వ్యక్తంచేసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తంచేశారు. స్థానిక గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండలపార్టీ సీనియర్ నాయకులు మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, గ్రామపార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## జేసీబీతో రోడ్డుకు ఇరువైపుల చెట్ల తొలగింపు

*జఫర్‌గడ్, జూలై 13 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలోని నల్గొండ క్రాస్‌రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్ల వలన ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారినా చెట్లను తన సొంత ఖర్చులతో రెండు జేసీబీతో చెట్లను జఫర్‌గడ్ ఆర్ఎంపీ డాక్టర్ రత్నాకర్‌రెడ్డి తొలగించారు. ఈసందర్భంగా గత కొన్ని రోజులుగా దివిటిపల్లి ఓబులాపూర్ రోడ్డు డ్యాం నుంచి నల్లబండ వరకు దట్టంగా రోడ్డుకు ఇరువైపులా పెరిగిన తుమ్మచెట్ల వలన ప్రజలు ఇబ్బందిపడడం జరుగుతుందని, నిత్యం ప్రజలు ఇబ్బంది పడడం చూసి చెట్లవలన ప్రజలకు ప్రమాదం జరుగుతుందని గమనించి సొంత ఖర్చులతో జేసీబీలతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించగా వాహనదారులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వం సైతం వర్షాకాలంలో రోడ్డులకు ఇరువైపులా ఉన్న చెట్లను వెంటనే తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బండప్రకాష్‌ను కలిసిన గ్రామశాఖ ముదిరాజ్ అధ్యక్షులు

*చిల్పూర్, జూలై 13ప్రభాతవార్త :*

మండలంలోని శ్రీపతిపల్లి గ్రామ ముదిరాజ్ అధ్యక్షులు పిట్టల కిష్టయ్య, గ్రామ సొసైటీ అధ్యక్షులు గుర్రపు వెంకటేశ్వర్లు బండప్రకాష్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందచేసిన అభినందనలు తెలియచేశామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముదరాజ్ అధ్యక్షులు జంగిడి కుమారస్వామి, నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు పిట్టల రవి తదితరులు పాల్గొన్నారు.



## రూ.399లకే పోస్టల్ పదిలక్షల ప్రమాదబీమా..!

*జనగామ టౌన్, జూలై 13 ప్రభాతవార్త :*



ప్రజలకోసం తపాలశాఖ తరుపున పదిలక్షల ప్రమాద బీమా పాలసీల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిందని తపాలశాఖ సహాయ పర్యవేక్షకులు రమాదేవి మూల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం తపాలశాఖ ఆధ్వర్యంలో 10లక్షల ప్రమాదబీమా పాలసీలు చేయుటకు పట్టణ ప్రజలకోసం ప్రత్యేక ప్రమాద బీమా పాలసీల శిబిరం జనగామ హెడ్‌పోస్టాఫీసులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈశిబిరాన్ని అర్హులైన పట్టణ ప్రజలు వయసు 19సంవత్సరాల నుంచి 65సంవత్సరాల లోపు ఉన్నవారు చేసుకోవచ్చునని, 10లక్షల తపాలశాఖ ప్రమాద బీమా పాలసీల సంవత్సరం ప్రీమియం కేవలం అతితక్కువ రూ.399లకే ఉన్నదన్నారు. ఈ పాలసీ చేసుకుని జనగామ పరిసరాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తిగల వారు ఆధార్‌కార్డు, సొంత మొబైల్, ఈమెయిల్ ఐడీ, రూ.399లతో వ్యక్తిగతంగా రావాలని, నామినేషన్ వివరాలు ఉంటే చాలునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్‌సింగ్, సీనియర్ మేనేజర్ ఐపీపీబీ బ్రాంచ్ అండ్ చామల రాజేష్‌రెడ్డి, మేనేజర్ ఐపీపీబీ తపాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

*బచ్చన్నపేట, జూలై 13 ప్రభాతవార్త :*

ఇటీవల ప్రమాదవశాత్తు బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన బండికింది నరసింహులు కరెంట్‌షాక్‌తో మృతిచెందాడు. వారికి బీఆర్ఎస్‌పార్టీ సభ్యత్వం ఉన్నందున వారి కుటుంబ సభ్యురాలు బండికింది లావణ్యకు పార్టీ ఇన్సూరెన్స్ కింద రెండులక్షల విలువైన చెక్కును బచ్చన్నపేట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ చల్లా శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బావండ్ల కృష్ణంరాజు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్, బసిరెడ్డిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మహేష్, సంతోష్‌రెడ్డి, జంగిడి సిద్దులు, వంగపల్లి శేఖర్‌రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిధుల కేటయింపు పట్ల కృతజ్ఞతలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

## -మండలానికి 5 కోట్ల 70 లక్షల బిఎంఎస్‌టి నిదుల కేటాయింపు

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 13

సింగరేణి మండలానికి పలు అభివృద్ధి పనుల కోసం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ నిదులు మంజూరు చేయడంతో గురువారం వైరా ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమా శంకర్, ప్రధానకార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, పలువురు నేతలు ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన మండలమైన సింగరేణి మండలానికి 5కోట్ల 70 లక్షల రూపాయల బిఎంఎస్‌టి నిదులు కేటాయించటంతో అనేక పంచాయతీలలో పలు సమస్యలు పరిష్కరించ బడ్డాయన్నారు. సింగరేణి మండలంలోని పలు పంచాయతీలలో ఇటీవల కాలంలో ఎంఎల్ఏ సహకారంతో సిసి రహదారుల ఏర్పాటుతో పాటు అనేక అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయన్నారు. ప్రధానంగా చీమలవారిగూడెం నుండి పేరుపలి వరకు ఆదివాసీరైతులు గిరిజనేతరరైతులకు ప్రయోజనం చేకూర్చే



విధంగా సుమారు 5 కోట్ల 23 లక్షల వ్యయంతో బిటి రహదారి పనులు పూర్తి కావస్తున్నా యన్నారు. గిరిజన రైతులు బుగ్గవాగుదాటి వెళ్లటానికి వీలుగా ఈ రహదారి మార్గంలో కేవలం రైతుల కోసమే బ్రిడ్జినిర్మాణంతో పాటు బిటి రోడ్డు వేయడం ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ రహదారి ద్వారా చీమలవారిగూడెం, పేరుపల్లి ద్వారా ఇల్లందు వెళ్లటానికి సౌకర్యం ఏర్పడినట్లయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరిశ్రీనివాసరావు, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ దారావత్ మంగీలాల్, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ అయిలయ్య, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, బానోతు కుమార్, ఆది నారాయణ, బానోతు శంకర్, సొసైటీ డైరక్టర్లు తోటకూరి రాంబాబు, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, నాయకులు అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాస్, సుడిగాలి భిక్షమయ్య, శ్రీను, కోటి, రూప్లా, రాంకిషోర్ నాయక్, నాగేశ్వరరావు, తొగరరమేష్, ఆదెర్ల రామారావు, తిప్పారపు నాగేంద్రబాబు, వీరన్న, కోటేశ్వరరావు,భూషణం, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్ చేసిన గుర్తుతెలియని దుండగులు

### రూ.4.5లక్షల ఆరు తులాల చంద్రహారం, మూడు తులాల గొలుసు చోరీ

వైరా,జూలై13,ప్రభాతవార్త:





వైరాలో రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ఎదురుగా వృద్ధురాలు మెడలో గుర్తుతెలియని దుండగులు చైన్ స్నాచింగ్ చేశారు. వృద్ధురాలు మెడలో రూ.4.5 లక్షల విలువైన ఆరు తులాల చంద్రహారం, మూడు తులాల గొలుసు చోరీ జరిగింది. వైరా పోలీస్‌స్టేషన్‌లో బాధిదురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని వైరా ఏసిపి రెహామాన్, సిఐ సురేష్, ఎస్సై మేడా ప్రసాద్ పరిశీలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు వైరా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వృద్దులను సంరక్షించకపోతే చర్యలు తప్పవు : ఎస్ఐ

కారేపల్లి, ప్రభాతవార్త,జూలై 13



వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కుటుంబసభ్యులు పోషించకపోతే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని కారేపల్లి ఎస్ఐ పి రామారావు అన్నారు. సింగరేణి మండలం జై త్రాంతండాకు చెందిన దివ్యాంగవృద్ధుడైన దారావత్ సూర్య తనకు కాలు చేయి లేదని తన భూమి కుమారులు పంచుకుని తనను పట్టించుకోవడంలేదని ఫోన్ ద్వారా కారేపల్లి ఎస్సైకు పిర్యాదు చేసారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ గురువారం జైత్రాం తండాకు వెళ్లి గ్రామస్తుల సమక్షంలో సూర్య కుమారులైన రమేష్; నరేష్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. తల్లిదండ్రుల ఆస్తులు పంపిణీ చేసుకుని వారి ఆలనాపాలనా చూడకపోతే సిటిజన్స్ మెయింటినెన్స్ అండ్ వెల్ఫేర్ యాక్టు ప్రకారం రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసుకోవచ్చున్నారు. వాస్తవానికి తల్లిదండ్రుల పోషణ పిల్లల నైతిక బాధ్యత అని బాధ్యతలను విస్మరించి బతకువద్దని సూచన చేసారు. అదేవిధంగా చీమలపాడుకు చెందిన కల్లోజు అచ్చమ్మ అనే వృద్ధురాలు తన మనువరాలు వివాహిత అయిన ఎజ్జు ప్రశాంతి తన ఇంట్లో ఉండనివ్వటం లేదని తెలపటంతో గ్రామస్తుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.

# నార్నె ఎస్టేట్స్ భూములపై సమగ్ర విచారణ జరపాలి : సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

బీబీనగర్, జూలై 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండల కేంద్రంలోని నార్నె ఎస్టేట్స్ భూమిలో పట్టా భూమి ఎంతో, ప్రభుత్వ భూములు ఎంతో సమగ్ర విచారణ జరిపి లెక్క తీయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక గోకుల్ నగర్ కాలనీలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నార్నె ఎస్టేట్స్ వెంచర్ వల్ల బీబీనగర్ అభివృద్దిద్ద ముత్తం కుంటు పడిందన్నారు. విద్యా పరంగా, పారిశ్రామిక పరంగా, షాపింగ్ మాల్స్ పరంగా అభివృద్ధి చెందకుండా వేలాది ఎకరాలను పోగు చేసుకుని దాన్ని ఏమాత్రం డెవలప్ చేయకుండా ఏళ్ల తరబడి ఆ భూములను పడావు పెట్టడం మంచిది కాదన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో వ్యాపారం చేసి వెంచర్ల చేసి పడవా పెడుతూ చుట్టూ కడీలు నాటుతూ ఫెనిషింగ్ వేసి అందులో ఎలాంటి పంటలు పండించకుంట కృత్రిమ ఆహార ధాన్యాల కొరతను కూడా సృష్టిస్తున్నారన్నారు. ఈ భూములపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ, పట్టా భూములు ఎన్ని ఉన్నాయన్నా విషయం బయటపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, మండల కార్యదర్శి వర్గ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ఎల్లంల

# బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు

### ....నూనె వెంకటేశ్వర్లు


చింతపల్లి,13జూలై,ప్రభాతవార్త:

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని డిమాండ్ చేస్తూ ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం నాటికి 9వ రోజుకు చేరింది.ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చింతపల్లి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.సమ్మెకు ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో గ్రామ పంచాయితీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం8వ రోజు సమ్మెలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు.గ్రామ పంచాయితి కార్మికులు రాష్ట్రంలో 30వేలకు పైగా ఉన్నారని,వాలీలాలని వేతనాలతో వారి కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులతో ఉద్యమాలు ఆపలేరని కనీస వేతనం 26వేల సాధనకోసం ఎన్ని పోరాటాలకైనా సిద్దమవుతామని అన్నారు.కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షులు మాడుగుల సైదులు, తుప్పరి యాదయ్య, లింగమ్మ, నర్సమ్మ, మంజుల యాదమ్మ, వెంకటమ్మ, అంజయ్య, కృష్ణ, కలమ్మ, బ్రహ్మయ్య, అబ్బయ్య, భారతమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకం

కోదాడ రూరల్, జూలై 13 ప్రభాతవార్త



సహజ ప్రసవాలు ఆరోగ్యదాయకమని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన వట్టికూటి మానస పురిటి నొప్పులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడంతో పరీక్షించిన వైద్యురాలు మంగళ వారం రాత్రి కాన్పు నిర్వహించారు. మొదటి కాను ్పలో ఆమె పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. బిడ్డకు అప్పటికప్పుడు టీకాలు వేసి తల్లికి కెసిఆర్ కిట్‌ను అందజేశారు. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని, సాధారణ కాన్పు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు రత్నమేరీ, ఆరోగ్య కార్యకర్తలు మంజుల, శ్రీదేవి, రమాదేవి, ఆశా కార్యకర్తలు సుశీల, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల భిక్షాటన

కోదాడ రూరల్, జూలై 13 ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది చేపట్టిన సమ్మె బుధవారం 8వ రోజుకు చేరింది. బుధవారం మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధాన వీధులు, దుకాణాల్లో, తిరుగుతూ భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి భిక్షాటనకు తన సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గంగారం సబ్ స్టేషన్ వద్ద ధర్నా

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గంగారం (రామగోవిందాపురం) విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాలు చేత బూని గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమెరికాలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ ... రేవంత్ రెడ్డి డౌన్ .. డౌన్ అంటూ నినాదాలు చేస్తూ అనంతరం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటలు ఇస్తున్న ఉచిత విద్యుత్‌ను మరియు ధరణి పోర్టల్‌ను, రైతు బంధు తదితర పథకాలను తీసివేస్తామని చెప్పడాన్ని బట్టి చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకిగా అర్దమవుతుందని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఉచిత విద్యుత్ ద్వారా, రైతుబంధు ధ్వారా పంటలు పండించి దేశానికి తిండి గింజలు అందించే రైతుగా నిలిచారని, అలాంటి రైతుల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారనుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జి ల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, గంగారం, బేతుపల్లి, పాకలగూడెం సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, పాకలపాటి శ్రీనివాసరావు, దుగ్గిరాల వాణి రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్, పార్టీ పట్టణ అద్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, చిలుకుర్తి కృష్ణమూర్తి, పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లిబాబు యాదవ్‌పై కేసు పెట్టడం అన్యాయం

**తల్లాడ, జులై 13, ప్రభాతవార్త**

బలహీన వర్గాలకు చెందిన మేకల మల్లిబాబు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని తల్లాడ మండల యాదవ సంఘం తీర్మానించింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యుడు మద్దిబోయిన పంపాద్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ జట్పీటిసిగా గొర్రెల, మేకల పెంపకం దారుల అధ్యక్షుడిగా, డిసిసిబి డైరెక్టర్‌గా పదవులు నిర్వహించిన మల్లిబాబు యాదవ్‌పై కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులు బనాయించారని, ఇది సరైన పంథా కాదన్నారు. అగ్రకులాలకు చెందిన నాయకులు పథకం ప్రకారం మల్లిబాబు యాదవ్‌పై కేసులు పెట్టించారని తక్షణమే కేసును ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు డేగల సురేష్, గోళ్ళ శ్రీనివాసరావు, మెంతుల గోపాలరావు, రాచబంటి సైదులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

**తల్లాడ, జులై 13, ప్రభాతవార్త**



విద్యార్థి యువజన సంఘాల బంద్ నేపథ్యంలో ఖమ్మంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం రవీందర్‌రెడ్డి, శ్రీనివాసులు రౌడీలను, బౌన్సర్లను ఏర్పాటు చేసి నాయకులపై దాడి చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తూ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని గురువారం డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లి నరేష్ తల్లాడ ఎస్సై పి. సురేష్‌కు ఫిర్యాదు చేశారు. ఖమ్మంలో ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా పాఠశాల నడుపుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, పాఠశాలను మూసివేయాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రామచంద్రరావు బంజర్ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**పెనుబల్లి రూరల్, జూలై 13, ప్రభాతవార్త:**



మండలంలోని రామచంద్రరావు బంజర్ గ్రామ సర్పంచ్ వాసం రాణి, వైఎస్ సర్పంచ్ యలమంచిలి కల్పనలు బీఆర్ఎస్ పార్టీ నుండి గురువారం మండల కాంగ్రెస్ అలుగోజు చిన్నస్వామి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రనివాసరెడ్డిసమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో బీఆర్ఎస్ అధికార పార్టీ నుండి సర్పంచ్ వాసం రాణి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలలో నూతనోత్సాహం నెలకొంది

## గ్రామపంచాయితీ కార్మికుల పోరాటంలో భాగస్వాములవుదాం

**తల్లాడ, జులై 13, ప్రభాతవార్త**



న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికుల పోరాటంలో భాగస్వాములవుదాం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తల్లాడలో గత ఎనిమిది రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరాన్ని గురువారం వారు సందర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ పేరుతో గొప్పలు చెప్పుకుంటూ కార్మికుల కష్టాన్ని గుర్తించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కష్టానికి తగిన ఫలితం అందటం లేదన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలన్నారు. అన్ని వర్గాల వారి మద్దతు పొందేలా కార్మికులు కృషిచేయాలని సూచించారు. పంచాయితీ కార్మికులకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందన్నారు. వంటా వార్పు కార్యక్రమానికి సిపిఎం పార్టీ తరఫున పోతినేని రూ. 5 వేలు, గోపాలపేట సర్పంచ్ నల్లమోతు మోహన్‌రావు రూ. 2 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాదినేని రమేష్, షేక్ మస్తాన్, సత్తెనపల్లి నరేష్, డి. శ్రీనివాసరావు, వేలాద్రి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికులకు అన్నదానం

**తల్లాడ, జులై 13, ప్రభాతవార్త**



గ్రామపంచాయితీ కార్మికులు 8 రోజుల నుండి నిరవధిక సమ్మె చేస్తుండగా దివంగత టీఆర్ఎస్ నాయకులు సరికొండ వీరంరాజు కుటుంబ సభ్యులు గురువారం అన్నదానం నిర్వహించారు. కుటుంబ సభ్యులైన మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి, సరికొండ రమణమ్మ, అప్పలరాజులు ఈ సందర్భంగా పంచాయితీ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సంగసాని శ్రీహరి, బొగ్గుల కృష్ణారెడ్డి, దురిశెట్టి కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.




## గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**కల్లూరు, జులై 13, ప్రభాతవార్త**



గ్రామాలే దేశానికి పటుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం బాగుపడుతుందని బాపూజి చెప్పిన మాటలు పాలకులు గౌరవించాలని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే గ్రామపంచాయితీ కార్మికుల పట్ల వారి సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత కల్పించి పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు. కల్లూరు ఎంపిడిఓ కార్యాలయం ముందు ఎనిమిదో రోజు ఆందోళన నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు సిపిఐ ఆధ్వర్యంలో సమ్మెకు సంఘీభావం తెలిపి ఆయన మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులతో వెట్టిచాకిరి చేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మల్టీపర్పస్ విధానం తీసుకొచ్చి కార్మికులకు సమయం సందర్భం లేకుండా ఇష్టానుసారంగా వారితో అన్ని రకాల పనులు చేస్తున్నారని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పంచాయితీ కార్మికులు రాష్ట్ర పిఆర్‌సి కమిటి ఇచ్చిన నివేదిక ప్రకారం రూ. 19 వేల బేసిక్ వేతనం ఇవ్వాలని రూ. 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, పిఎఫ్ఓ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచినటువంటి గ్రామపంచాయితీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికైనా కనికరించి వారి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వారికి ఇచ్చిన వాగ్దానం చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మెరుగైనటువంటి సౌకర్యాలు కల్పించాలని, వారు చేసే పోరాటానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యవర్గ సభ్యులు వేము రాంబాబు, ఏఐటియూసి నాయకులు కొత్తపల్లి వెంకట నారాయణ, దామాల దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుడు వాసుని పరామర్శించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గంగారం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మాదిరాజు వాసుదేవరావు (వాసు) ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకొని వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గురువారం ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సండ్ర వెంట ఆత్మ కమిటీ చైర్మన్ నవమా వాసు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జె డ్పిటీసీ కె. రామారావు, గ్రామ సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు సుజాతరావు, రాచమర్ల కృష్ణమూర్తి, రావులపల్లి రాంబాబు, వడ్లపూడి నాగేశ్వరరావు తదితరులున్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బుగ్గపాడు బీఆర్ఎస్ నాయకుల బొడ్డు శివకుమార్ చిన్నమ్మ బొడ్డు బ్రమరాంభ ఇ టీవల మృతి చెందగా, ఆమె దశ దిన కర్మ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుగ్గపాడులోని వారి స్వగృహానికి వెళ్లి బొడ్డు బ్రమరాంభ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులు భర్త ఉమా మహేశ్వరరావు మరియు శివ కుమార్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట సొసైటీ చైర్మన్ తుంబూరు శ్రీరామ్ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు తదితరులున్నారు.

# కొత్తలింగాల విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో 24గంటలు విద్యుత్ అవసరం లేదని 3గంటలు సరిపోతుందని వ్యాఖ్యాలు చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ వ్యతిరేక ఆలోచన విధానానికి నిరసనగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ పిలుపు మేరకు గురువారం కామేపల్లి మండలం కొత్తలింగాల విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ రాందాస్‌నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆడెపు భిక్షపతి, మూడ్ కృష్ణప్రసాద్ నాయక్, మండల నాయకులు అజ్మీర రాందాస్ నాయక్, రాయల చిన్న వెంకటేశ్వర్లు, కొనకంచి శంకర్‌రావు, ఏపూరి పాపారావు, ఎల్లపల్లి బాబు, బన్సీ, హేమ్లా, కన్నమాల రాంబాబు, శ్రీకాంత్, గండమాల చందు, రాము, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ గుంతలో దిగబడిన స్కూల్ బస్సు

## పిల్లలకు తప్పిన ప్రమాదం

ఖమ్మం (రూరల్), జూలై 13, (ప్రభాతవార్త):

తల్లంపాడు గ్రామంలో మిషన్ భగీరథ పైపు పగిలి నెల రోజులు గడుస్తున్నా అధికారులు పట్టించు కోకపోవడంతో రోజు నీరు వృధాగా పోయేవి. అట్టినీరు ఎటు వెళ్ళే పరిస్థితి లేక అక్కడే పైపు వద్ద పెద్ద గుంత ఏర్పడింది. అది కాస్త పెద్ద మాడుగులా మారింది. నిత్యం నీళ్ళు నిలబడిన ఆ మడుగుల్లో నుండే వాహనాలు వెళ్ళేవి. అయితే గురువారం ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు సుమారు 25మంది పిల్లలతో తాళ్ళంపాడు మీదుగా మునిగేపల్లి వెలుతుంది. నీటి మడుగులో నుండి వెలుతుండగా ఒక్కసారిగా బస్సు గుంతలో దిగబడింది. వెంటనే స్థానికులు బస్సులో ఉన్న పిల్లలను కిందకు దింపడంతో ప్రమాదం తప్పినట్లైంది. బస్సు పల్టీ కొట్టినట్లు అయితే పెనుప్రమాదం చోటు చేసుకుంది. స్థానికులు సహాయంతో బస్సును బయటకు తీశారు. ఇప్పటికైనా మిషన్ భగీరథ అధికారులు పపు లైన్ క్లీయర్ చేసి గుంతను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# ఆడిట్ పేరుతో మధ్యాహ్నమే పాఠశాలలకు తాళాలు వేసిన ఉపాధ్యాయుడు

## మధ్యాహ్నమే ఇంటి బాట పట్టిన విద్యార్థులు

## ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్న

తిరుమలాయపాలెం, జూలై 13, (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం విద్యను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నో మౌలిక వసతులు ఉపాధ్యాయులను నియమించి రూ. లక్షల వేతనాలు ఇస్తూ విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించమంటే కొందరు ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాలను నీరు గారుస్తున్నారు. అవసరం ఉన్నా లేకున్నా ఆడిట్ పేరుతో ఉపాధ్యాయులు మధ్యాహ్నమే పాఠశాలలకు తాళాలు వేసి వెళ్ళిన సంఘటన మండల పరిధిలోని అజ్మీర తండా శివారు రాకాసి తండా పాఠశాలలో చోటుచేసుకుంది. ప్రాథమిక పాఠశాలలో మొత్తం విద్యార్థులు 7గురు ఉండగా 7గురు విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు నియమించగా ఒక ఉపాధ్యాయుడు మెడికల్ లీవ్‌లో ఉండగా మరో ఉపాధ్యాయుడు ఆడిట్ ఉందని పాఠశాలలకు తాళాలు వేయడంతో విద్యార్థులు ఇంటి బాట పట్టారు. మండలంలో ఇన్‌చార్జ్ మండల విద్యాశాఖాధికారి ఉండగా ఉపాధ్యాయులను నియమించడంలో కొరత ఏర్పడుతుంది. ఎక్కువ విద్యార్థులు ఉన్నచోట ఒక్క ఉపాధ్యాయులను నియమిస్తూ తక్కువ విద్యార్థులను ఉన్న వద్ద ఇద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులను నియమిస్తుంటే జిల్లా వి ద్యాశాఖాధికారి సర్దుబాటు చేయక ˘పోవడం సోచనీయం. మండల విద్యాశాఖాధికారి ఉపా ధ్యాయులకు అవసరం ఉన్నా లేకపోయినా మెడికల్ లీవ్ ఇస్తూ రూ. లక్షలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. పేద విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇస్తూ ప్రభుత్వం పేద ప్రజలకు విద్యను అందించలేకపోతుందని వివిధ ప్రజా ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉండటం వలన విద్యా వ్యవస్థ ఉండటం వల్ల నిర్వీర్యం అవుతుందని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



# దళితులపై బీఆర్ఎస్ గుండాల దాడులకు తగిన మూల్యం చెల్లించుకుంటారు....

తిరుమలాయపాలెం, జూలై 13, (ప్రభాతవార్త):

పాలేరు నియోజకవర్గం లోని తిరుమలాయపాలెం మండలంలో పలు గ్రామాల్లో అమాయక దళితుల ప్రజలపై టీఆర్ఎస్ గుండాలు దాడి చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మాధ విరెడ్డి అన్నారు. తిరు మలాయపాలెం మండలంలోని జల్లేపల్లి, పిండిప్రోలు టీఆర్ఎస్ నాయకులు దాడులు చేసిన దళితులను కుటుంబాలను పరామర్శించారు. వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో అమాయక దళితులపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాడులు చేయటం సిగ్గుచేటని వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆమె అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన రాజ్యమేలుతుందని రాక్షసి పాలనకు సమయం ఆసన్నమైందని కొన్ని రోజుల్లో జరిగే కురుక్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ మట్టి కరవబోతుందని, అప్పుడు టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తగిన మూల్యం చెల్లించుకుంటారని దాడులు మానుకోవాలని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆమె వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నూతన పీర్లసావిడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నేలకొండపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):



కొర్లగూడెం గ్రామం నందు నూతనంగా నిర్మించిన పీర్లసావిడి భవనాన్ని గురువారం పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, బచ్చలకూరి శ్రీనివాసరావు, మంకెనపల్లి రాము, ఎస్‌కే.లాల్‌పాషా, ఎస్‌కే.జాగిర్‌పాషా, ఎస్‌కే.సైదా,యాకూబ్, మాదాసు ఆదాం, వడ్లమూడి సంపత్, కొమ్మూరి రామయ్య తదితరులు పాల్గొన్నారు.





# నూతన పెన్షన్ పథకాన్ని ప్రభుత్వం రద్దు చేయాలి

## ఉపాధ్యాయ సంఘాల నేతలు డిమాండ్

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):

నూతన పెన్షన్ పథకంను ప్రభుత్వం సత్వరమే రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఈ నెల 23న జరగనున్న సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్‌ను మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎం.నర్సింహారావు, వి.శ్యామ్‌సుందర్, కె. కుమారస్వామి, మున్వర్ అహ్మద్, పోట్ల నాగేశ్వరరావు, దీప, శ్రీధర్, ఎం.రత్నకిరణ్, ఎం.నారాయణ, కృష్ణానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో పంచాయితీ కార్మికులు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):



కామేపల్లి మండల వ్యాప్తంగా గ్రామ పంచాయితీ కార్మికులు గురువారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా 8వ, రోజు సమ్మెలో భాగంగా వర్షంలో తడుస్తూ మోటార్ సైకిల్ ర్యాలీ ద్వారా నిరసన వ్యక్తం చేశారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి సర్కార్ స్పందించకపోవడం బాధకరమన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని కార్మికులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ జీతాలు పెరుగుతాయని మాకు పర్మినెంట్ అవుతుందని, ఎన్నో ఆశలతో తెలంగాణ ఉద్యమంలో కార్మికులు కొట్లాడినారని అయినా వారి బ్రతుకులు మారలేదన్నారు. ఈ ర్యాలీలో గ్రామ పంచాయితీ వర్కర్ల సంఘం మండల నేతలు మేకల మల్లికార్జున్‌రావు, నరాటి నాగేశ్వరరావు, శీలపాక శేషయ్య, వర్ల ఈసాక్, మేకల రామారావు, జర్పల దశరద్, వీరు, అజ్మీర రమేష్‌నాయక్, నవీన్, కొండమీద రవి, కన్నెబోయిన హన్మంతరావు, పెరుగు శ్రీను, భక్రీయా, మల్లెంపాటి వెంకటేశ్వర్లు, పాషా, కిషన్, బద్యా, భరత్, హతిరాం, రామా, సురేష్, వంశీ, ధర్మా, రమేష్, హేమ్లా, ఆనందరావు, అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో కుండపోతగా భారీ వర్షం

కామేపల్లి, జూలై 13 (ప్రభాతవార్త):

కామేపల్లి మండలంలో గురువారం కుండపోతగా భారీ వర్షం కురిసింది. విరామం లేకుండా వర్షం కురిసింది. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో భారీ వర్షం కురియడంతో వాగులు, వంకలు, కుంటలు వరద నీటితో నిండిపోయాయి. దీంతో వ్యవసాయ పనుల్లో రైతన్నలు నిమగ్నమయ్యారు. వర్షం రాకతో రైతులతో పాటు వ్యవసాయ కూలీలలో ఆనందం వ్యక్తం అవుతుంది. వర్షం కోసం చాలా రోజులుగా అన్నదాతలు ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వర్షం కురియకపోవడం పైగా వేసవిని మైమరింపించే విధంగా వర్షాకాలంలో ఎండలు కాస్తుండటంతో ఖరీఫ్ తొలకరిలో సాగు చేసిన పంటలు వాలిపోయే దశకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో వరుణ దేవునికి రైతన్నలు పూజలు కూడా చేస్తున్నారు. ఈ క్రమంలో భారీ వర్షం కురియడం, సాగునీటి వనరులలోకి వరద నీరు వచ్చి చేరడం, పంటలకు ప్రాణం పోయడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిస్తుంది. మరో 2రోజుల పాటు వర్షాలు కురియనుండటంతో పంటల సాగుకు ఇక ఢోకా లేదని వారు పేర్కొంటున్నారు. వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యారు.

# వర్షం ప్రభావం వల్ల ఓసీలలో 58 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం

**2.45 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం**

**50 మి.మి వర్షపాతం నమోదు**

**సత్తుపల్లి, జూలై 13, ప్రభాతవార్త:**





అకాల వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం ఓపెన్ కాస్టు గనులలో 58 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగగా, పై రెండు ఓసీలలో ఓబి 2. 45 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీతకు తీవ్ర అంతరాయం ఏర్పాడింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్ష:ం ప్రభావంగా 50 మి. మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు పేర్కొంటున్నారు. రెండు రోజుల పాటు కురిసిన వర్షం కారణంగా పై రెండు ఓసీలలో వర్షంపు నీరు రావడంతో ప్రతి రోజు వెలికి తీయాల్సిన బొగ్గు నీటి ప్రభావంగా నిలిచిపోయింది . జేవీఆర్ ఓసీలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు ఓబీ రోజుకు 1 లక్షా 40 వేల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీతకు అంతరాయం కలిగింది. రెండు రోజుల పాటు కురిసిన ఈ వర్షం కారణంగా జేవీఆర్ ఓసీలో 50 వేల టన్నుల బొగ్గు ఉత్తత్తి, 2 లక్షల క్యూబిక్ మీటర్ల వెలికి తీయడానికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. కిష్టారం ఓపెన్‌కాస్టుల రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నిలిచి పోగా, రోజుక ఓబీ 45 వేల క్యూబిక్ మీటర్ల మట్టి ఉత్పత్తికి తీవ్ర అంతరాయం వాటిల్లింది. ఈ అంతరాయంతో వాహనాలు ఎక్కడివి అక్కడే నిలిచిపోయింది. ఓసీలలో చేరిన నీటిని అధికారులు పైప్‌ల ద్వారా మళ్లించేందుకు నిమఘ్నమైనారు.

## అన్ని రకాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

**-నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి**

**-పినపాక నియోజకవర్గ అధికారుల సమావేశంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 13 ః**



అన్ని రకాల పెండింగ్ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని, పినపాక నియోజకవ్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపి నిరుపేదలకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తొలుత జరుగుతున్న అభివృద్ధి పనులు, పెండింగ్ పనులపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**

దుమ్ముగూడెం గ్రామంలో వేలసి ఉన్న శ్రీ దాత్త శేష సాయిబాబా మందిరంలో సాయిబాబావారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబా వారికి మేలుకొల్పుతో పూజలు ప్రారంభం అయ్యాయి. నూతన పట్టు వస్త్రాలతో బాబా వారిని అలంకరించి, పూజలు నిర్వహించారు. చుట్టూప్రక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు బాబా వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు విటివి రమణరావు, ఆలయ కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, తెల్ల వేణుగోపాల్, తెల్ల ప్రకాష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైల్స్ పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలి



**- ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్**

**భద్రాచలం, జూలై 13 – ప్రభాతవార్త:**

గిరిజన సంక్షేమశాఖ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది తమ ఆధీనంలో ఉన్న ఫైల్స్ అన్ని పెండింగ్ లేకుండా చూసుకొని వెంటనే పూర్తి చేయాలని, ఫైల్స్ విషయంలో నిర్లక్ష్య వైఖరి కనపర్చిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ పీవో పోట్రు గౌతమ్ సిబ్బందికి సూచించారు. గురువారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్‌లో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయ సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. కార్యాలయానికి వచ్చే ప్రభుత్వం ద్వారా కానీ, ఇతర శాఖల నుంచి కానీ గిరిజనులు విన్నవించే అర్జీలు, ఇతర ఆర్థిక ప్రయోజనాల గురించి ప్రోత్సాహకాల గురించి వచ్చేటి అప్పీళ్లు పరిశీలించి వెంటనే దానికి సంబంధించిన ఫైల్స్ తయారు చేయాలని, ఏ ఒక్క పేపర్‌ను నిర్లక్ష్యంగా ఉంచకుండా దానికి సంబంధించిన సబ్జెక్టు తయారు చేసి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సహాయ అధికారి జనరల్ ఇంచార్జి డీడీ ట్రైబల్ వెల్ఫేర్ డేవిడ్ రాజ్, ఏసీఎంవో రమణ్య, పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, సిబ్బంది కృష్ణారెడ్డి, నారాయణ, రంగయ్య, రమణమూర్తి, ప్రసాద్, వెంకటరమణలు పాల్గొన్నారు.

## గిరిజనులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి గిరిజన సంక్షేమానికి కృషి చేస్తున్నాం

**ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవీడ్ రాజ్**

**భద్రాచలం, జూలై 13 – ప్రభాతవార్త:**



మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు, చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దల వరకు విద్యతో పాటు గిరిజనులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి గిరిజన సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవీడ్ రాజ్ అన్నారు. గురువారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి వచ్చిన సభ్యుల బృందం గిరిజన గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా గిరిజనులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి మూడు రోజుల రీసెర్చ్ చేయడానికి వచ్చిన సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొన్ని సూచనలు ఇస్తూ పీవో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఆదివాసీ గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరికీ అందే విధంగా కృషి చేస్తున్నామని, అలాగే ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామీణ యోజన పథకం కింద విడుదల అయ్యే నిధులతో గిరిజన గ్రామాల్లో అంగన్‌వాడీ సెంటర్లు, గ్రామపంచాయతీలు, సబ్ సెంటర్లు, అన్ని గిరిజనుల కుటుంబాలకు, చిన్నారుల నుంచి మొదలుకొని పెద్దల వరకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ముఖ్యంగా చిన్నారులకు న్యూట్రిషన్ పరంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అంగన్‌వాడీ సెంటర్‌లో సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంపీడీవో ముత్యాలరావు, ఉస్మానియా యూనివర్సిటీ బృందం సభ్యులు గణేష్, వందన, 12 మంది సభ్యులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్, వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్, రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్ : 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్ : 90591 02555